అరిస్తే
గెలిచినట్టు కాదు
మౌనంగా ఉంటే
ఓడినట్టు కాదు
సమయానికి తగ్గట్టుగా
ఉండడమే
మనిషి గొప్ప లక్షణం


TGTEL/25/A1132

మానవాళికి

# జనంవార్త

ప్రతి అక్షరం.. జనం కోసం..




'జనంవార్త'
మీ వ్యాపార, ఉద్యోగ,
రాజకీయ, వివాహ,
జన్మదిన తదితర ప్రకటనల
కోసం సంప్రదించండి...
సెల్ : 8522 055 889



మేడ్చల్ | సంపుటి : 1 | సంచిక : 346 | ఆదివారం , జూన్ 14, 2026 | పేజీలు - 8 | వెల: 2 /- | ఎడిటర్ : దూసరి రవీందర్ గౌడ్


## ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

గూడెం సత్యనారాయణ స్వామి

ఆలయ పునర్నిర్మాణం

మంత్రులతో కలసి శంకుస్థాపన చేసిన భట్టి



**మంచిర్యాల,జూన్13**

కేవలం దైవభక్తి కోసమే కాకుండా, సమాజంలో మార్పు కోసం విద్యకు , రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లాలోని ప్రసిద్ధ గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కలిసి ఘనంగా

# రెయిన్ అలర్ట్

హైదరాబాద్‌లో భారీ వర్షం -పలు ప్రాంతాల్లో రహదారులు జలమయం

అధికారులను అప్రమత్తం చేసిన సిఎం రేవంత్

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వెళ్లాలని ఆదేశం

**హైదరాబాద్,జూన్13**

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ, సనత్ నగర్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, బోరబండ, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి, హైదర్ నగర్, ప్రగతినగర్, మూసాపేట్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. శంషాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారి జలమయమై చెరువును తలపిస్తోంది. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతాది 2లో...





# నా మీద కోపం నేతన్నల మీద చూపొద్దు

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్.. కార్యకర్తలకు దిశానిర్దేశం

సిరిసిల్లలో పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం

తనపై కోపంతో స్థానిక నేతలను వేధించొద్దని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

ధాన్యం కొనుగోళ్లలో గన్నీ బ్యాగుల కొరతపై విమర్శలు



**హైదరాబాద్,జూన్13**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్లలో నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తనతో ఉన్న వ్యక్తిగత విభేదాల కారణంగా సిరిసిల్లలోని బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ చీరల ఆర్డర్లను రద్దు చేయడం ద్వారా స్థానిక చిన్న తరహామిగతాది 2లో...

## ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

విదేశీ పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ,జూన్13**

భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఫ్రాన్స్, స్లోవేకియాలలో మోదీ పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయా దేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలపై చర్చలు జరపడంతోపాటు ఫ్రాన్స్‌లో జరిగే జీ7 దేశాల సదస్సులో కడా పాల్గొంటారు. ఈ సదస్సులో వివిధ దేశాధినేతలతో సమావేశమవుతారు. ఇందుకోసం న్యూఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి శనివారం ప్రధాని ప్రత్యేక విమానంలో మిగతాది 2లో...

## స్కూలు బస్సుల ఫిట్‌నెస్‌పై సర్వత్రా ఆందోళన

15న తెరుచుకోనున్న పాఠశాలలు

వాహనాల ఫిట్‌నెస్‌పై రవాణాశాఖ మార్గదర్శకాలు జారీ




2లో.

## అసోంలో కుప్పకూలిన వైమానికదళ విమానం

ఐదురుగు వైమానికి సిబ్బంది మృతి?

**గౌహతి,జూన్13**

అస్సాంలోని జోర్హాట్ వైమానిక స్థావరంలో విమాన ప్రమాదం చోటుచేసుకుంది. భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 రవాణా విమానం ఎయిర్‌బేస్ లోపల ల్యాండ్ అవుతుండగా, మంటలు చెలరేగడంతో కూలిపోయింది. ఈ ఘటనలో వాయుసేనకు చెందిన ఐదుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని ఐఏఎఫ్ అధికారులు వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన కో-పైలట్‌కు ఆసుపత్రిలో మిగతాది 2లో...



## కొత్త ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్



జూన్ 30న బాధ్యతల స్వీకరణ

ఉపేంద్ర ద్వివేది అదే రోజు రిటైర్

సైన్యం ఆధునికీకరణలో కీలక పాత్ర

**న్యూఢిల్లీ,జూన్13**

భారత సైన్యానికి కొత్త ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జూన్ 30న కొత్త ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.మిగతాది 2లో...

## వీబీజీ రాంజీ స్కీం పట్ల ప్రభుత్వ నిరసన

కేంద్రానికి లేఖ రాస్తామన్న మంత్రి సీతక్క

పథకం అమలుపై అధికారులతో సమిక్షించిన మంత్రి



**హైదరాబాద్,జూన్13**

కేంద్రం జులై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తలపెట్టిన వీబీజీ రాంజీ స్కీం పట్ల నిరసన తెలపాలని తమ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తమ నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలిపారు. వీబీజీ రాంజీ స్కీంను వ్యతిరేకిస్తూ ఇప్పటికే అసెంబ్లీలో తీర్మాణం చేశామని ప్రస్తావించారు. ఈ లేఖలో పొందుపర్చాల్సిన అంశాలపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్, కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జాయింట్ కమిషనర్ నరసింహులు, ఇతర అధికారులతోమిగతాది 2లో...



## బిజెపి కుట్రలకు మీనాక్షి బలి

ఎలాంటి కేసు లేకున్నా నామినేషన్ తిరస్కరణ

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శ

**హైదరాబాద్,జూన్13**

మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ తీరు చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? లేక నియంత దేశంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మిగతాది 2లో...

## రెండేళ్లలో ఆరోగ్యశాఖలో గణనీయమైన ప్రగతి

పేదల చెంతకు వైద్యారోగ్య సేవలు

ప్రభుత్వాసుపత్రుల్లో పెరిగిన రోగుల సంఖ్య

వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి



**విజయవాడ,జూన్ 13**

అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. రెండేళ్లలో ఆరోగ్య శాఖ పరంగా చేసిన అభివృద్ధి, ప్రణాళికలను ప్రజలకు చెబుతున్నామని తెలిపారు. అన్ని వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. శనివారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. నేడు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. మంచి సేవలు అందుతున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇది తాము చెబుతున్న మాటలు కాదని.. గణాంకాలే తమ పని తీరును చెబుతున్నాయని మిగతాది 2లో...

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# వీబీజీ రాంజీ స్కీం పట్ల ప్రభుత్వ నిరసన

(మొదటి పేజి తరువాయి)

ప్రజాభవన్‌లో మంత్రి సీతక్కశనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హమీకి అవసరమైన నిధుల్లో కనీసం 60 శాతం నిధులు కేంద్రం నుంచి రావాలన్నా నూతన స్కీంను అమలు చేయక తప్పదని అధికారులు సూచించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు నూతన పథకం అమలుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో నూతన పథకంపై అవలంబిస్తున్న విధానంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. నూతన పథకం అమలుపై కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా కాకుండా.. నార్మెటివ్ పద్ధతిలో పని దినాలు కేటాయించే విధానాన్ని సవరించాలని కోరారు. వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధికి బ్రేక్ ఇవ్వాలన్న క్లాజ్‌ను తొలగించాలని అన్నారు. పంట సీజన్ కాలంలో వర్షాలు విస్తారంగా కురుస్తాయని వివరించారు. ఆ సమయంలోనే వన మహోత్సవాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను ఉపాధి హమీ ద్వారా చేపడుతామని తెలిపారు. పంట సీజన్‌లో ఉపాధికి 60 రోజుల బ్రేక్ ఇస్తే.. మొక్కలు నాడటం ఆగిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు. అది కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన గ్రీన్ ఇండియా క్యాంపెయిన్‌కు విరుద్ధమని అన్నారు. ఆదివాసీ, కొండ ప్రాంతాల్లో పంట సీజన్ 60 రోజులు కూడా ఉండదని చెప్పారు. ఒకసారి పనులు మొదలుపెట్టాకా.. 60 రోజుల బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాదని వివరించారు. ప్రస్తుత ఉపాధి హమీ విధానం నుంచి నూతన విధానంలోకి ఒక్కసారిగా మారడం కష్టమని చెప్పారు. అందుకే ఆయా రాష్ట్రాలకు కాస్త వెసులుబాటు ఇచ్చేలా నూతన చట్ట అమలును వాయిదా వేయాలని సూచించారు. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో వీబీజీ రాంజీని అమలు చేయాల్సి వస్తే.. ఉపాధి కూలీలకు ఏలాంటి నష్టం లేకుండా తాము చూస్తామని అన్నారు. అందుకనుగుణంగా జరిగే నష్టాన్ని రాష్ట్రం తరుపున భర్తీ చేసేందుకు ముసాయిదా రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో చర్చించిన తర్వాత నూతనపథకం అమలుపై తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# రెండేళ్లలో ఆరోగ్యశాఖలో గణనీయమైన ప్రగతి

(మొదటి పేజి తరువాయి)

మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. తిరుపతిలో జరిగిన బహిరంగ సభలో ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారన్నారు. ఓపీ సేవల నుంచి వైద్య సేవల వరకు అన్నింటిలో సరికొత్త మార్పులు తెచ్చామని తెలిపారు. ఎవరు ఆస్పత్రికి వచ్చినా ఆ రికార్డును డిజిటల్ చేశామన్నారు. రెండేళ్లలో హెల్త్ సెక్టార్‌లో గణనీయమైన మార్పులు తెచ్చామని మంత్రి తెలిపారు. ప్రజలు ఈ సేవల ద్వారా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని గొప్పగా చెబుతున్నామన్నారు. ఇందుకు సహకారం అందజేసిన అధికారులందిరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఆరోగ్య శాఖలో కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు పని చేస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నేడు ప్రజల్లో సంతృప్తికరమైన వాతావరణం నెలకొల్పామన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ఆరోగ్యాంధ్రప్రదేశ్ కీలక భూమిక పోషిస్తోందని తెలిపారు. తమకు అన్ని విధాలా సహకారం అందిస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఏపీలో బాధ్యతతో మెలిగే ప్రతిపక్షం లేదని.. గత ఐదేళ్ల కాలంలో జగన్ ఆరోగ్య శాఖను అనారోగ్య శాఖగా మార్చారని విమర్శించారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయడం వల్ల తాము చాలా సమర్థనీయంగా పని చేశామన్నారు. తమకు ఛాలెంజింగ్ పని అప్పగించిన జగన్‌కు కూడా ధన్యవాదాలు అని అన్నారు.,÷ళిదు ఆరోగ్య శాఖలో అనేక సంస్కరణలను సీఎం చంద్రబాబు తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. రియాక్టివ్, క్యూరేటివ్ స్థాయి నుంచి ప్రిడిక్టీవ్ విధానాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి 45 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నామన్నారు. ముందుగానే వారి సమస్యలను గుర్తించి అవసరమైన మందులు అందిస్తున్నామని తెలిపారు. టెలిమెడిసిన్ ద్వారా ప్రజలకు ఉన్న సందేహాలను వైద్యుల ద్వారా సమాధానాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. మీడియా కూడా తమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఎక్కడా ఎటువంటి సమస్య ఉన్నా... తమ దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యేలా చేశారన్నారు.

----------------

# స్కూలు బస్సుల ఫిట్‌నెస్‌పై సర్వత్రా ఆందోళన

**15న తెరుచుకోనున్న పాఠశాలలు**

**వాహనాల ఫిట్‌నెస్‌పై రవాణాశాఖ మార్గదర్శకాలు జారీ**

**హైదరాబాద్,జూన్13**

ఈ నెల 15 నుంచి స్కూళ్లు తెరుచుకోనున్నాయి. కొత్త విద్యాసంవత్సరం మరికొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతోంది. జూన్ 12 నుంచే ప్రారంభం కావాల్సిన స్కూళ్లు ఎండల కారణంతో 15 నుంచి తెరచుకోనున్నాయి. ప్రైవేట్ స్కూళ్ల బస్సుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులు తిప్పితే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయని వాపోతున్నారు. దీంతో విద్యాసంస్థల వాహనాలకు ఫిట్‌నెస్ తప్పనిసరి అని రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ పేరొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫిట్‌నెస్ లేని, విద్యార్థులను లెక్కకుమించి ఎక్కించుకుని నడుపుతున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెహికల్స్‌కు పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు. డ్రైవర్లు లైసెన్స్ లేకుండా, ఓవర్ లోడ్‌తో వాహనాలు నడిపితే వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25,987 విద్యా సంస్థల బస్సులు ఉండగా 22,158 బస్సులు ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 3,829 బస్సులు వెంటనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని చంద్రశేఖర్ గౌడ్ సూచించారు. ప్రైవేట్ స్కూళ్లు, కళాశాల యాజమాన్యాలు ఫీజులపై ఉన్న శ్రద్ధ, బస్సుల ఫిట్‌నెస్‌పై కూడా ఉండాలని పేర్కొంటున్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రమాదానికి దారి తీసే అవకాశముందని వాపోతున్నారు. స్కూల్ బస్సుకు పాఠశాల పేరు, ఫోన్ నెంబర్, చిరునామా, బస్సు ఎడమ వైపు పూర్తిగా కనిపించేలా ఉండాలి. వాహనాలు తప్పనిసరిగా పూర్తి కండీషన్‌లో ఉండాలని అధికారులు పేర్కొన్నారు. బస్సు, వ్యాన్‌కు రెండు వైపులా మిర్రర్స్ ఉండాలని, డ్రైవర్ వయస్సు 60ఏళ్లకు మించరాదని పేర్కొంటున్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, డ్రైవర్లు మూడు నెలలకోసారి షుగర్, బీపీ, గుండె పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే, ప్రతీ బస్సుకు ఒక అటెండర్ ఉండా లని, బస్సులో అగ్నిప్రమాద నివారణ పరికరాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక యంత్రం తప్పనిసరిగా వెల్లడిస్తున్నారు. విద్యార్థులను తీసుకొచ్చే వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలి. పాఠశాల ఉన్న ప్రాంతంలో రహదారిపై స్కూల్ జోన్ సైన్ బోర్డులు, రహదారి పై ప్రత్యేక రంగులు వేయించాలి. విద్యార్థులున్నారనే సంకేతాన్ని వాహనాల డ్రైవర్లు దూరం నుంచే గుర్తించేలా పిల్లల ఛాయాచిత్రాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి. తరగతుల ప్రారంభం, ముగింపు సమయాల్లో రహదారిపై గేటు వద్ద రద్దీ సమస్య లేకుండా చూడాలి. పిల్లలు, వారి తల్లిదండ్రులు రోడ్డు దాటేలా జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వ హిస్తాం అని తెలిపారు. ఫిట్‌నెస్ లేకుండా తిరిగే స్కూల్ బస్సుల యాజమా న్యాలపై కఠినచర్యలు తీసుకుంటాం. ప్రైవేటు పాఠశాలల బస్సులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. భద్రతా ప్రమాణాలు పాటి స్తూ పాఠశాలల బస్సులు నడపాలి. అనుభవం ఉన్న డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి. తల్లిదండ్రులు కూడా బస్సుల స్థితిపై ఫీడ్‌బ్యాక్ తీసుకొని పాఠశాలల యాజమాన్యాలకు రీమార్కులు తెలియజేయాలి. ప్రమాదా లు జరుగకుండా పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రు లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# రెయిన్ అలర్ట్




(మొదటి పేజి తరువాయి)

ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం సూచించారు. నగరంలో సాధారణంగా రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తుగానే అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్, హైడ్రా, విద్యుత్ శాఖ, వాటర్ బోర్డ్ సహా ఇతర అన్ని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. ఈ క్రమంలోనే చీఫ్ సెక్రటరీ, డీజీపీ, స్పెషల్ సీఎస్‌లతో పాటు నగరానికి చెందిన సీనియర్ అధికారులందరితో యుద్ధ ప్రాతిపదికన సమీక్షలు నిర్వహించి, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో సిట్ విచారణకు ఎంపి హాజరు

**బిఆర్ఎస్ నీచంగా వ్యవహరించిందన్న అనిల్ కుమార్ యాదవ్**

**హైదరాబాద్,జూన్13**



తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ వేగవంతమైంది. ఇందులో భాగంగా శనివారం కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌ను ప్రత్యేక విచారణ బృందం సిట్ సుదీర్ఘంగా విచారించింది. జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయంలో దాదాపు అరగంట పాటు ఈ విచారణ కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో అనిల్ కుమార్ యాదవ్ ఫోన్ ట్యాపింగ్‌కు గురైనట్లు గుర్తించిన పోలీసులు, ఇందుకు సంబంధించిన కొన్ని సాంకేతిక ఆధారాలను ఆయన ముందు ఉంచి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. ఏ ఏ రోజుల్లో, ఏ సమయాల్లో ఫోన్ కాల్స్ ట్యాప్ చేశారనే వివరాలను అధికారులు ఆయనకు వివరించినట్లు తెలిసింది. ఇదే కేసులో అనిల్ కుమార్ యాదవ్ తండ్రి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఫోన్ కూడా ట్యాపింగ్‌కు గురైనట్లు సిట్ నిర్ధారించింది. అయితే, ఆయన వయోభారం, ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా నేరుగా వారి ఇంటికే వెళ్లి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. సిట్ విచారణ అనంతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ పార్టీ అత్యంత నీచ రాజకీయాలకు పాల్పడింది. నా ఫోన్ ట్యాప్ అయినట్లు పోలీసులు గుర్తించి నన్ను విచారణకు పిలిచారు. ఏ రోజు, ఏ టైమ్‌కు ట్యాపింగ్ జరిగిందో కొన్ని కీలక ఆధారాలను నా ముందు ఉంచి వివరాలు అడిగారు. అప్పట్లో మా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల ప్రకారం మేము పార్టీ కార్యక్రమాలను ఆర్గనైజ్ చేసేవాళ్లం. అయితే, మేము ఏదైనా కార్యక్రమం తలపెట్టి ఇంటోంచి గడప దాటకముందే మా ఇంటి ముందు పోలీసులు వాలిపోయేవారు. మాకు అప్పట్లో అస్సలు అర్థం కాలేదు.. మేము ఎ÷–లాన్ చేసుకున్న విషయాలు పోలీసులకు ఎలా తెలుస్తున్నాయా అని ఆశ్చర్యపోయేవాళ్లం. ఇప్పుడు సిట్ ఆధారాలు చూపిస్తుంటే అసలు విషయం అర్థమైంది'. అని అనిల్ కుమార్ యాదవ్ చెప్పారు. తనతో పాటు తన తండ్రి అంజన్ కుమార్ యాదవ్ ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని అనిల్ కుమార్ మండిపడ్డారు. ఆయన స్టేట్‌మెంట్ తీసుకోవడానికి అధికారులు ఇంటికి వస్తామని చెప్పారని ఆయన వెల్లడించారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులు ఎంతటివారైనా సరే చట్టపరంగా శిక్ష అనుభవించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.

# కొత్త ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్

(మొదటి పేజి తరువాయి)

ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అదే రోజు పదవీ విరమణ చేయనున్నారు. దీంతో ధీరజ్ సేథ్ భారత సైన్యానికి తదుపరి అధిపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సేథ్ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందారు. 1986 డిసెంబర్‌లో ఆర్మర్డ్ కార్ప్స్‌లో అధికారిగా సైన్యంలో చేరారు. దాదాపు 40 ఏళ్లకు పైగా సాగిన సైనిక జీవితంలో కీలక బాధ్యతలు నిర్వహించారు.ఎడారి ప్రాంతాల్లో ఆర్మర్డ్ రెజిమెంట్‌కు నాయకత్వం వహించిన ధీరజ్ సేథ్, పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో ఆర్మ్‌డ్ బ్రిగేడ్‌కు కమాండర్‌గా పనిచేశారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను పర్యవేక్షించే దళాలకు కూడా నాయకత్వం అందించారు. లెఫ్టినెంట్ జనరల్ హోదాలో భారత సైన్యంలో అత్యంత కీలకమైన స్ట్రైక్ ఫార్మేషన్లలో ఒకటైన సుదర్శన్ చక్ర కార్ప్స్‌కు కమాండర్‌గా వ్యవహరించారు. ఢిల్లీ ప్రాంత జనరల్ ఆఫీసర్ ఇన్ కమాండింగ్‌గా కూడా పనిచేశారు. ఈ సమయంలో దేశీయ, అంతర్జాతీయ సైనిక కార్యక్రమాల సమన్వయం బాధ్యతలు నిర్వర్తించారు.సైన్యాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ధీరజ్ సేథ్ కీలక పాత్ర పోషించారు. సైనిక సామర్థ్యాల పెంపు, భవిష్యత్ వ్యూహాల రూపకల్పన, దళాల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాల్లో ఆయన సేవలు విశేష గుర్తింపు పొందాయి. ధీరజ్ సేథ్ హయ్యర్ కమాండ్ కోర్స్, నేషనల్ డిఫెన్స్ కాలేజ్‌లో ఉన్నత శిక్షణ పొందారు. ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లో నిర్వహించే ప్రతిష్ఠాత్మక కమాండ్ అండ్ స్టాఫ్ కోర్స్‌లో కూడా పాల్గొన్నారు. సమకాలీన సైనిక వ్యూహాలపై ఆయనకు విస్తృత అవగాహన ఉందని అధికారులు చెబుతున్నారు.

# ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

(మొదటి పేజి తరువాయి)

బయల్దేరి వెళ్లారు. 1993 తర్వాత భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించనుండటం ఇదే మొదటిసారి. 14, 15 తేదీల్లో మోదీ స్లోవేకియాలో పర్యటిస్తారు. అక్కడి అధ్యక్షుడు పీటర్ పల్లెగ్రినితోపాటు ప్రధాని రాబర్ట్ ఫికోతో సమావేశమవుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించి, పలు ఒప్పందాలు కుదుర్చుకుంటారు. అనంతరం ఫ్రాన్స్ చేరుకుంటారు. 16, 17 తేదీల్లో ఫ్రాన్స్‌లోని ఈవియన్‌లో ఉంటారు. అక్కడ జరిగే జీ7 దేశాల సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సుకు విదేశీ నేతలు, ప్రతినిధులు హాజరవుతారు. వారితో దక్షిణాది ప్రపంచం గురించి చర్చిస్తామని మోదీ తెలిపారు. అనంతరం 18వ తేదీన ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో జరిగే వివాటెక్ 2026 సదస్సులో పాల్గొంటారు.

# బిజెపి కుట్రలకు మీనాక్షి బలి

(మొదటి పేజి తరువాయి)

ఆయన మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఏమీ లేదని.. నోటీసు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. రాజ్యసభలో బలం పెంచుకోవాలని బిజెపి కుట్రకు పూనుకున్నదని ఆరోపించారు. గాంధేయవాది, నిజాయతీకి నిలువుటద్దం మీనాక్షి నటరాజన్ అని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆఫీసు కల్పించుకుని కేసును తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. ఈ విషయంలో ఉరి వేసినా తప్పులేదన్నారు. ప్రధాని నియంతలా వ్యవహరించడం శోచనీయమన్నారు. సుప్రీంకోర్టులో కూడా న్యాయం జరగలేదన్నారు. బీజేపీ ఫాసిస్టు విధానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మీనాక్షి తనకు సోదరి లాంటివారన్నారు. 24 గంటల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా స్పందించకపోవడం విచారకరమని తెలిపారు.మీనాక్షిని బలి చేశారని.. ఆమె విషయంలో కొంతమంది బీజేపీ నేతలు సానుభూతి తెలిపినట్లు తెలిసిందని మహేశ్ అన్నారు. బీజేపీ నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారని విమర్శలు గుప్పించారు. లీకు వీరులు.. గ్రీకు వీరులు ఉంటే సీఎం సమగ్రంగా విచారిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి తమపై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విభేదాలు సహజమని... అంత మాత్రాన కుట్రకు పాల్పడరన్నారు. ఓటు చోరీ చేసి.. ఇప్పుడు సీటు చోరీ చేశారంటూ వ్యాఖ్యానించారు. ప్రధాని ఇంతలా దిగజారి ప్రవర్తించడం బాధాకరమని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# అసోంలో కుప్పకూలిన వైమానికదళ విమానం

(మొదటి పేజి తరువాయి)

చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అత్యున్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఏఎన్–32 జెట్ దృఢమైన, రెండు ఇంజన్లు గల టర్బోప్రాప్ సైనిక రవాణా విమానం. తీవ్రమైన వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా దీనిని రూపొందించారు. ఇది ఎత్తైన ప్రదేశాలలోని ఎయిర్‌ఫీల్డ్‌లలో, వేడి ఉష్ణమండల వాతావరణాల్లోనూ సమర్థంగా పనిచేస్తుంది. 7.5 టన్నుల సరకును, 50 మంది ప్రయాణికులను, 42 మంది పారాట్రూపర్‌లను రవాణా చేయగలదు. ప్రకృతి విపత్తుల సమయంలో మారుమూల ప్రాంతాలలో సామగ్రిని జారవిడవడానికి ఈ విమానాన్ని విస్తృతంగా ఉపయోగిస్తారు.

# ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

(మొదటి పేజి తరువాయి)

భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారంతా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విద్య ద్వారా మాత్రమే సమాజంలో ఉన్నతమైన మార్పులు తీసుకురావచ్చని తాము గట్టిగా నమ్ముతున్నట్లు చెప్పారు. గతంలో రేవంత్ రెడ్డి చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన పిప్పిరి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి గూడెం ఆలయ అభివృద్ధికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట ఇచ్చిన కేవలం 37 రోజుల్లోనే నిధులు మంజూరు చేసి, ఈ రోజు భూమి పూజ చేసుకోవడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని రూ. 70 కోట్లతో అద్భుతంగా అభివృద్ధి చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 2,216 కోట్లతో వివిధ దేవాలయాలను అభివృద్ధి చేసిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇందులో భాగంగానే ఇటీవల సరస్వతీ పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించామని, అలాగే రాబోయే గోదావరి పుష్కరాల కోసం కూడా రూ. 802 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒకవైపు దైవభక్తి కోసం నిధులు ఇస్తూనే, మరోవైపు అన్నదాతలను ఆదుకునేందుకు రూ. 74 కోట్ల వ్యయంతో 'గూడెం లిఫ్ట్ ఇరిగేషన్' పనులను కూడా చేపడుతున్నామని, దీనివల్ల స్థానిక రైతులకు సాగునీటి కష్టాలు శాశ్వతంగా తీరుతాయని డిప్యూటీ సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

# నా మీద కోపం నేతన్నల మీద చూపొద్దు

(మొదటి పేజి తరువాయి)

పరిశ్రమలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కనీసం గన్నీ బ్యాగులు కూడా అందుబాటులో లేవని, ఉన్నవాటిని ఇతర అవసరాలకు మళ్లించారని విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 900 రోజులైనా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పార్టీ ముఖచిత్రంగా ప్రొజెక్ట్ చేయాలని, ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సింగరేణిలో బొగ్గు మాయంపై విచారణ

**సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ**

**హైదరాబాద్,జూన్13** సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. సింగరేణిలో అవకతవకలు జరిగాయంటూ వచ్చిన వార్తలపై ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి నుంచి దాదాపు రూ.1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలి. భద్రతను కఠినతరం చేయాలి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రూ.51,500 కోట్లకు పైగా బకాయి పడి ఉంది. దీంతో సంస్థపై ఆర్థిక ఒత్తిడి నెలకొంది. సంస్థలో సేఫ్‌గార్డ్స్, ఇంటర్నల్ కంట్రోల్ సిస్టమ్ పనితీరును సమీక్షించాలి. సింగరేణి సామర్థ్యం, పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయాలని లేఖలో పేర్కొన్నారు. 40 వేల మందికి పైగా ఉన్న సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమంతోపాటు సంస్థ భవిష్యత్తును కాపాడటం మన అందరి బాధ్యత అని చెప్పారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# ఎల్‌నినో కార్యాచరణ ఏదీ..?

ఎల్‌నినో హెచ్చరికల నేపథ్యంలో పాలకులు అప్రమత్తం కావాల్సి ఉంది. ముఖ్యంగా సాగు, తాగునీరుతో పాటు, వ్యవసాయ విధానంపై ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కావాల్సి ఉండగా అలాంటిదేమీ కనిపించడం లేదు. ఇప్పుడు దీని ప్రభావంతో భారతదేశానికి కరువు కాలం కమ్ముకొస్తుంది. దీనిపై ప్రజలను రైతులను అప్రమత్తం చేయడంతో పాటు, కార్యాచరణకు సిద్ధం కావాల్సి ఉంది. నైరుతి రుతు పవనాల రాకతో వర్షాలు పడతాయి.. వ్యవసాయం బాగుంటుందని ఆశిస్తున్న రైతులకు ఇది అశనిపాతం లాంటిదే. ఎల్ నినో వచ్చేసిందని.. ఈ రుతు పవనాల సమయంలో అది మరింత బలపడుతుందని భాతర వాతావరణ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఇదే సమయంలో ఎల్ నినో ప్రారంభం అయినట్లు జపాన్ వాతావరణ సంస్థ జూన్ 11వ తేదీన అధికారికంగా ప్రకటించటం విశేషం. పసిఫిక్ సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగటాన్ని ఎల్ నినో అంటారు. సముద్ర ఉపరితల జలాల ఉష్ణోగ్రత సహజంగా 3.4 డిగ్రీలుగా ఉంటుంది. ఇప్పుడు అది పాయింట్ 5 శాతం పెరిగింది. అంటే సముద్రం నీరు ఉండాల్సిన వేడి కంటే అధిక వేడిగా ఉన్నాయి. దీన్ని ఎల్‌నినో అంటారు. జూన్ నుంచి ఆగస్ట్ మధ్య కాలంలో ఎల్‌నినో మరింత బలపడుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. జూలై మధ్య నుంచి తూర్పు పసిఫిక్ అంతటా విస్తరిస్తుందని.. ఇదంతా రుతు పవనాల కాలంలోనే జరుగుతుందని వాతావరణ శాఖ నివేదిక స్పష్టం చేస్తుంది. సహజంగా నైరుతి రుతు పవనాల సీజన్ లో చల్లటి వాతావరణంతోపాటు నికరంగా వర్షాలు పడతాయి. ఎల్‌నినో ప్రభావంతో సముద్రం నీరు వేడెక్కటం వల్ల సముద్రం నుంచి భూమిపైకి వేడి గాలులు వీస్తాయి. భూమిపై ఎక్కువగా పొడి వాతావరణం ఉంటుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. వర్షపాతం తక్కువగా ఉంటుంది. దీంతో కరువు వస్తుంది. దీనికితోడు అక్కడక్కడ కుండపోత వర్షాలు ఉంటాయి. క్లౌడ్ బరస్టులు ఉంటాయి. దీని వల్ల విపత్తులు వచ్చే ప్రమాదం ఉంది. వర్షాలు తక్కువగా ఉండటం వల్ల నీళ్ల కొరత ఏర్పడుతుంది. మంచి నీళ్లకు.. సాగునీటికి ఇబ్బందులు తలెత్తుతాయి. వ్యవసాయానికి అవసరం అయిన నీళ్లు లేక పంటలు పండవు. ఆదాయం లేక రైతులు, రైతు కూలీలకు ఇబ్బంది వస్తుంది. ఎల్‌నినో అధికారంగా ప్రారంభం అయిన భారత వాతావరణ శాఖ ప్రకటనతో ప్రభుత్వాలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. రైతులు పంటలు సాగు చేసే విషయంలో అప్రమత్తంగా ఉండాలి. అన్నింటికి మించి పంటలకు సంబంధించి ఆరుతడి పంటలకు రైతులను ప్రోత్సాహించాలి. సాగునీటి లభ్యత తక్కువగా ఉంటుంది కాబట్టి, వరి లాంటి పంటలకు రైతులు దూరంగా ఉండాలి. మనకున్న వనరులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కార్యాచరణ సిద్ధం చేయాలి. ఎల్‌నినోకు కారణం ఓ రకంగా చెప్పాలంటే పర్యావరణ విధ్వంసమే. మన చేజేతులా పర్యావరణ విధ్వంసానికి పాల్పడిన పాపానికి విపరీత వాతావరణ పరిస్థితులు ఎదుర్కోబోతున్నాం. వాతావరణ మార్పు, పర్యావరణ వ్యవస్థ నష్టం, భూమి ఎడారీకరణ వంటి తీవ్రమైన పరిణామాలతో మానవ-ప్రేరిత పర్యావరణ నష్టం పెరుగుతుంది. పర్యావరణాన్ని పరిరక్షించడం, భూమి మరియు ప్రకృతిని వాటి సహజ స్థితికి పునరుద్ధరించడం ఇప్పుడు అంరి తక్షణ కర్తవ్యం కావాలి. భూమిని రక్షించడానికి, పునరుద్ధరించడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. పర్యావరణ విధ్వంసం నిరంతరంగా సాగడంవ వల్ల మన భూమి భవిష్యత్తు ప్రమాదంలో పడింది. ఎడారీకరణ, భూమి క్షీణత, కరువు అనేది మన కాలంలోని అత్యంత ముఖ్యమైన పర్యావరణ సవాళ్లలో ఒకటి. ఇటీవలే జూన్ 5న ప్రపంచ పర్యావరణ



దినోత్సవం జరుపుకున్నాం. అయినా మనలో మార్పు కానరావడం లేదు. చెరువులను మింగేస్తున్నాం.

ప్లాస్టిక్ భూతాన్ని భూమిపైకి వదిలేస్తున్నాం. మన పర్యావరణాన్ని రక్షించడానికి ప్రపంచవ్యాప్త అవగాహన, కార్యాచరణను ప్రోత్సహించడానికి మాటలతో సరిపెడుతున్నాం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణంపై దృష్టి సారించి, ఏటా చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి ఎల్‌నినో ప్రభఆవాలు వచ్చే వచ్చేవి కావు. ఇప్పటికైనా మనమంతా భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తి, పద్ధతులపై దృష్టి సారించాలి. మన భవిష్యత్తు, మన తరం, భూమి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు ఆ వైపు కార్యాచరణను రూపొందించి కచ్చితంగా అమలు చేయాలి. పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు, సైన్సు సంస్థలు ఎల్‌నినో దుష్ఫలితాలపై విస్తృతంగా ప్రచారంనిర్వహించాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా యువతను ఈ కార్యక్రమాల్లో భాగస్వామయ్యం చేయాలి. ద ఈ నిని ప్రజా ఉద్యమంగా దిశా నిర్దేశం చేయాలి. అన్ని పర్యావరణ పరిరక్షణ సంస్థలు, వ్యక్తులు ఒక ఉద్యమంలా ఐక్యంగా పనిచేయడం ద్వారా ధరిత్రిని కాపాడు కోవాలి. ఈ క్రమంలో తక్షణంగా ప్రస్తుత విపత్తును తట్టుకునే కార్యాచరణకు రంగం సిద్ధం చేయాలి. కేంద్రం తక్షణమే రాషా ట్రలతో సంప్రతింపులు జరిపి వ్యయసాయ స ంక్షోభ నివారణకు చర్యలు తీసుకోవాలి. తాగునీటి సమస్యపైనా చర్చించాలి.

## కొండవీటి వాగు.. పాల వాగులపై
# 69 వంతెనల నిర్మాణం

- వర్షాకాలం దృష్ట్యా శరవేగంగా పనుల నిర్మాణం పూర్తికి చర్యలు
- నిర్మాణాలను పూరిశీలించిన మంత్రి నారాయణ
- జగన్ విమర్శలను మరోమారు తిప్పికొట్టిన మంత్రి

**అమరావతి,జూన్13:** అమరావతిలో కొండవీటి వాగు.. పాల వాగులపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ పరిశీలించారు. అమరావతిలో మంత్రి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. అమరావతిలో 69 వంతెనల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వంతెనల వద్ద మట్టి, తాత్కాలిక కట్టలు తొలగించాలని అధికారులకు సూచించారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కాలువల పనులపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని దిశానిర్దేశం చేశారు. అవసరమైతే జేసీబీలతో వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఏడాది నాటికి ఎక్కువశాతం వంతెనల పనులు పూర్తి కానున్నాయని మంత్రి నారాయణ వివరించారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణాలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంత్రి నారాయణ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అమరావతి హ్యాపీనెస్ట్ గృహాల నిర్మాణ వ్యయం కేంద్ర ప్రాజెక్టుల కంటే తక్కువని స్పష్టం చేశారు. హ్యాపీనెస్ట్ గృహాల నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు రూ.3,393 మాత్రమే ఖర్చు అవుతోందని



వివరించారు. కేంద్ర నివాస సముదాయాల వ్యయం చదరపు అడుగుకు రూ.3,945 ఖర్చు చేస్తున్నట్లు మంత్రి నారాయణ వివరించారు. గెజిటెడ్ అధికారుల నివాసాల కోసం రూ.1003 కోట్లతో టెండర్ వేయగా చదరపు అడుగుకు రూ.3,684 మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. సెంట్రల్ గవర్నమెంట్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌కి రూ.1234 కోట్లతో టెండర్ వేయగా, చదరపు అడుగుకు రూ3,945 ఖర్చు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. రాజధాని అభివృద్ధిలో భాగంగా సీఆర్డీఏ ఆధ్వర్యంలో వాగులపై 43 వంతెనలు, ఎల్పీఎస్ లేఅవుట్లలో మరో 26 వంతెనలు నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వివరాలు తెలుసుకున్న తర్వాత అయినా ప్రతిపక్ష నేత అమరావతి నిర్మాణాలపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. రాజధాని అమరావతి పరిధిలోని కొండవీటి వాగు, పాలవాగులపై మొత్తం 69 బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ రెండు వాగులపై జరుగుతున్న వంతెనల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అమరావతిలో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ రెండు వాగులపై మొత్తం 69 బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందని, వర్షపు నీరు సాఫీగా సాగిపోయేలా ఇంజనీరింగ్ ప్రణాళికలతో పనులు వేగవంతం చేశామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర క్యాబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిందన్నారు. అమరావతి భవనాల నిర్మాణ వ్యయంపై వైసిపి నేతలు చేస్తున్న ఆరోపణలను మంత్రి తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి చదరపు అడుగుకు రూ. 3,945 ఖర్చు అవుతుంటే, అమరావతి హ్యాపీనెస్ట్ నిర్మాణానికి రూ. 3,393, గెజిటెడ్ అధికారుల నివాసాలకు రూ. 3,684 మాత్రమే వ్యయం అవుతోందని తెలిపారు. ఐకానిక్ భవనాలు కావడం వల్లే కొన్నింటికి కొద్దిగా ఖర్చు ఎక్కువ అవుతుందని, పార్లమెంట్ భవనానికైనా, తెలంగాణ సచివాలయం నిర్మాణానికైనా తొలిసారి పిలిచిన టెండర్లకి.. పూర్తయ్యేనాటికి భారీగా ఖర్చయిందని.. ఖర్చు పెరగడం సహజమేనని పేర్కొన్నారు. వైసిపి నాయకులు ఇకనైనా అబద్ధపు ప్రచారాలు మానకపోతే వచ్చే ఎన్నికల్లో వారికి 11 సీట్లు కూడా రావంటూ ఘాటుగా ఎద్దేవా చేశారు.



## 15న తెరుచుకోనున్న
# పాఠశాలలు

- స్కూలు బస్సుల ఫిట్‌నెస్‌పై సర్వత్రా ఆందోళన
- వాహనాల ఫిట్‌నెస్‌పై రవాణాశాఖ మార్గదర్శకాలు జారీ

**హైదరాబాద్,జూన్13:** ఈ నెల 15 నుంచి స్కూళ్లు తెరుచుకోనున్నాయి. కొత్త విద్యాసంవత్సరం మరికొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతోంది. జూన్ 12 నుంచే ప్రారంభం కావాల్సిన స్కూళ్లు ఎండల కారణంతో 15 నుంచి తెరచుకోనున్నాయి. ప్రైవేట్ స్కూళ్ల బస్సుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులు తిప్పితే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయని వాపోతున్నారు. దీంతో విద్యాసంస్థల వాహనాలకు ఫిట్‌నెస్ తప్పనిసరి అని రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ పేరొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫిట్‌నెస్ లేని, విద్యార్థులను లెక్కకుమించి ఎక్కించుకుని నడుపుతున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెహికల్స్‌కు పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు. డ్రైవర్లు లైసెన్స్ లేకుండా, ఓవర్ లోడ్‌తో వాహనాలు నడిపితే వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25,987 విద్యా సంస్థల బస్సులు ఉండగా 22,158 బస్సులు ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 3,829 బస్సులు వెంటనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని చంద్రశేఖర్ గౌడ్ సూచించారు. ప్రైవేట్ స్కూళ్లు, కళాశాల యాజమాన్యాలు ఫీజులపై ఉన్న శ్రద్ధ, బస్సుల ఫిట్‌నెస్‌పై కూడా ఉండాలని పేర్కొంటున్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రమాదానికి దారి తీసే అవకాశముందని వాపోతున్నారు. స్కూల్ బస్సుకు పాఠశాల పేరు, ఫోన్ నెంబర్, చిరునామా, బస్సు ఎడమ వైపు పూర్తిగా కనిపించేలా ఉండాలి. వాహనాలు తప్పనిసరిగా పూర్తి కండీషన్‌లో ఉండాలని అధికారులు పేర్కొన్నారు. బస్సు, వ్యాన్‌కు రెండు వైపులా మిర్రర్స్ ఉండాలని, డ్రైవర్ వయస్సు 60ఏళ్లకు మించరాదని పేర్కొంటున్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, డ్రైవర్లు మూడు నెలలకోసారి షుగర్, బీపీ, గుండె పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే, ప్రతీ బస్సుకు ఒక అటెండర్ ఉండా లని, బస్సులో అగ్నిప్రమాద నివారణ పరికరాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక యంత్రం తప్పనిసరిగా వెల్లడిస్తున్నారు. విద్యార్థులను తీసుకొచ్చే వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలి. పాఠశాల ఉన్న ప్రాంతంలో రహదారిపై స్కూల్ జోన్ సైన్ బోర్డులు, రహదారి పై ప్రత్యేక రంగులు వేయించాలి. విద్యార్థులున్నారనే సంకేతాన్ని వాహనాల డ్రైవర్లు దూరం నుంచే గుర్తించేలా పిల్లల ఛాయాచిత్రాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి. తరగతుల ప్రారంభం, ముగింపు సమయాల్లో రహదారిపై గేటు వద్ద రద్దీ సమస్య లేకుండా చూడాలి. పిల్లలు, వారి తల్లిదండ్రులు రోడ్డు దాటేలా జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వ హిస్తాం అని తెలిపారు. ఫిట్‌నెస్ లేకుండా తిరిగే స్కూల్ బస్సుల యాజమా న్యాలపై కఠినచర్యలు తీసుకుంటాం. ప్రైవేటు పాఠశాలల బస్సులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. భద్రతా ప్రమాణాలు పాటి స్తూ పాఠశాలల బస్సులు నడపాలి. అనుభవం ఉన్న డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి. తల్లిదండ్రులు కూడా బస్సుల స్థితిపై ఫీడ్‌బ్యాక్ తీసుకొని పాఠశాలల యాజమాన్యాలకు రీమార్కులు తెలియజేయాలి. ప్రమాదా లు జరుగకుండా పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రు లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# విజయ్ కుటుంబంలో అనూహ్య పరిణామం

- భార్య సంగీతను మళ్లీ కుటుంబంలోకి తీసుకు వచ్చే యత్నం
- రంగంలోకి దిగిన విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్

**చెన్నై,జూన్13:** తమిళనాడు సీఎం విజయ్ జోసెఫ్ సంసారం చక్కదిద్దే పనిలో ఆయన తల్లి శోభ రంగంలోకి దిగినట్లు సమాచారం. సిఎం కావడంతో విజయ్ ప్రస్తుతం ప్రజాసేవలో మునిగిపోయారు. పదవి చేపట్టిన దగ్గరనుంచి ఆయన ప్రజలకు మంచి చేయాలని చూస్తున్న వేళ క్షణం తీరికి లేకుండా ఉన్నా రు. ఇంకోపక్క ఇండస్ట్రీకి కూడా దగ్గరగానే ఉంటు న్నారు. ఇక ఇదంతా పక్కన పెడితే.. విజయ్ వ్యక్తిగత విషయం ఒకటి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గత కొంతకాలంగా విజయ్, ఆయన భార్య సంగీత విడివిడిగా ఉంటున్న విషయం తెల్సిందే. ఎన్నికల సమయంలో విజయ్ భార్య సంగీత.. తన భర్త నటి త్రిషతో రిలేషన్ లో ఉన్నారని, తనను, తన పిల్లలను ఆయన మోసం చేశారని, తనకు విడాకులు ఇప్పించాలని కోర్టులో కేసు వేశారు. విజయ్ సీఎం అయ్యినప్పుడు కానీ, ప్రమాణ స్వీకారం అప్పుడు కానీ.. సంగీత, పిల్లలు ఆయన పక్కన లేరు. దీంతో వీరిమధ్య దూరం బాగా పెరిగిందని, సంగీత ఇక లండన్ నుంచి రాదనుకున్నారు. త్వరలోనే విజయ్.. త్రిషను పెళ్లి చేసుకుంటున్నట్లు కూడా వార్తలు వినిపిం చాయి. వీరిద్దరి మధ్య ఉన్న మనస్పర్థలను పరిష్కరి ంచి, ఈ జంటను తిరిగి ఒకటి చేయడానికి కుటుంబ సభ్యులు తెరవెనుక గట్టి ప్రయత్నాలే చేసినట్లు తెలుస్తోంది. కొడుకు- కోడలిని కలపడానికి విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్ అత్యంత కీలక పాత్ర పోషిం చారని తెలుస్తోంది. కొడుకు రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అలాగే కుటుంబ బంధాలను కాపాడుకోవడానికి శోభ స్వయంగా కోడలు సంగీతతో మాట్లాడి, ఇరుపక్షాల మధ్య ఉన్న విభేదాలను పరిష్కారం అయ్యేలా చేసినట్లు సమాచారం. తల్లి చేసిన ఈ గట్టి ప్రయత్నాల వల్లనే విజయ్ - సంగీత మళ్లీ కలిసి ఒకే ఇంట్లో ఉండటానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెన్నై వర్గాల సమాచారం. విజయ్ త్వరలోనే పూర్తిస్థాయి రాజకీయాల్లోకి అడుగుపెట్ట బోతున్న తరుణంలో.. భార్య సంగీత మళ్లీ ఆయన పక్కన చేరడం పొలిటికల్‌గా కూడా విజయ్‌కు చాలా ప్లస్ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంకో పక్క విజయ్ కొడుకు జేసన్ సంజయ్ కి కూడా ఇప్పు డు తండ్రి సపోర్ట్ చాలా అవసరం. అందుకే సంగీత కూడా భర్తతో ఉండడానికి ఒప్పుకొన్నారని అంటున్నా రు. ప్రేమ, పెళ్ళి అంటూ విజయ్ వెనుక తిరిగిన త్రిషకు ఇప్పటివరకు ఒరిగింది ఏం లేదు. అలాంట ప్పుడు విజయ్ - సంగీత కలిసిపోతే త్రిష సైలెంట్ గా ఉంటుందా.. అన్న చర్చ కూడా సాగుతోంది.

జనంవార్త
TGTEL/25/A1132
ప్రతి అక్షరం.. జనం కోసం..

# అన్ని వర్గాలకూ నాణ్యమైన వైద్య సేవలు



**విజయవాడ, జూన్ 13:** అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని మంత్రి సత్య కుమార్ వెల్లడించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. నిన్న(శుక్రవారం) తిరుపతిలో జరిగిన బహిరంగ సభలో ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారన్నారు. రెండేళ్లలో ఆరోగ్య శాఖ పరంగా చేసిన అభివృద్ధి, ప్రణాళికలను ప్రజలకు చెబుతున్నామని తెలిపారు. అన్ని వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఓపీ సేవల నుంచి వైద్య సేవల వరకు అన్నింటిలో సరికొత్త మార్పులు తెచ్చామని తెలిపారు. ఎవరు ఆస్పత్రికి వచ్చినా ఆ రికార్డును డిజిటల్ చేశామన్నారు.రెండేళ్లలో హెల్త్ సెక్టార్‌లో గణనీయమైన మార్పులు తెచ్చామని మంత్రి తెలిపారు. ప్రజలు ఈ సేవల ద్వారా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని గొప్పగా చెబుతున్నామన్నారు. ఇందుకు సహకారం అందజేసిన అధికారులందిరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఆరోగ్య శాఖలో కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు పని చేస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నేడు ప్రజల్లో సంతృప్తికరమైన వాతావరణం నెలకొల్పామన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ఆరోగ్యాంధ్రప్రదేశ్ కీలక భూమిక పోషిస్తోందని తెలిపారు. తమకు అన్ని విధాలా సహకారం అందిస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఏపీలో బాధ్యతతో మెలిగే ప్రతిపక్షం లేదని.. గత ఐదేళ్ల కాలంలో జగన్ ఆరోగ్య శాఖను అనారోగ్య శాఖగా మార్చారని విమర్శించారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయడం వల్ల తాము చాలా సఆరోగ్య శాఖను అనారోగ్య శాఖగా మార్చారని మర్ధనీయంగా పని చేశామన్నారు. తమకు ఛాలెంజింగ్ పని అప్పగించిన జగన్‌కు కూడా ధన్యవాదాలు అని అన్నారు.నేడు ఆరోగ్య శాఖలో అనేక సంస్కరణలను సీఎం చంద్రబాబు తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. రియాక్టివ్,అప్పగించిన జగన్‌కు కూడా ధన్యవాదాలు అని అప్పగించిన జగన్‌కు కూడా ధన్యవాదాలు అని తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి 45 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నామన్నారు. ముందుగానే వారి సమస్యలను గుర్తించి అవసరమైన మందులు అందిస్తున్నామని తెలిపారు. టెలిమెడిసిన్ ద్వారా ప్రజలకు ఉన్న సందేహాలను వైద్యుల ద్వారా సమాధానాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. మీడియా కూడా తమ అభివృద్ధిలోఅప్పగించిన జగన్‌కు కూడా ధన్యవాదాలు అని కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఎక్కడా ఎటువంటి సమస్య ఉన్నా... తమ దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యేలా చేశారన్నారు. నేడు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. మంచి సేవలు అందుతున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇది తాము చెబుతున్న మాటలు కాదని.. గణాంకాలే తమ పని తీరును చెబుతున్నాయని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

# ఎంఎస్ఎంఈ పార్కులతో యువతకు భారీ ఉద్యోగ అవకాశాలు



**కర్నూలు, జూన్ 13 :** ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని ఏపీ మంత్రి టీజీ భరత్ గుప్తా వ్యాఖ్యానించారు. ఈ పార్కుల ద్వారా వేలాదిమందికి ఉద్యోగాలు దక్కుతాయని పేర్కొన్నారు. (శనివారం) మంత్రి భరత్ కర్నూల్‌లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మీడియాతో మాట్లాడారు. 19 కంపెనీల్లో 1460 ఉద్యోగాలకు జాబ్‌మేళా నిర్వహించామని తెలిపారు. ఒక్కరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం అంతా సంతోషంగా ఉంటుందని చెప్పుకొచ్చారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్‌మేళా..ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్‌మేళా నిర్వహిస్తామని మంత్రి భరత్ వివరించారు. 20 లక్షల ఉద్యో గాలు కల్పించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో ఉద్యోగాలు సృష్టించేందుకు కష్టపడుతున్నామని చెప్పుకొచ్చారు. ఓర్వకల్లుకు గతంలో ఎప్పుడు లేనంతగా కంపెనీలను తీసుకువస్తున్నామని తెలిపారు. రిలయన్స్, అగస్త్య కంపెనీలను కర్నూలుకు తీసుకువచ్చా మని ప్రస్తావించారు. జైరాజ్ ఇస్పాత్ స్టీల్ కంపెనీ మరో రూ.6 వేల కోట్ల పెట్టుబడిని పెడుతోందని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు అమలైతే ప్రపంచంలోనే ఏపీ మొ దటి స్థానంలో ఉంటుందని ఉద్ఘాటించారు. ఇప్పటికే దేశంలోకి వచ్చే 25 శాతం పెట్టుబ డులు వస్తున్నాయని మంత్రి భరత్ పేర్కొన్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్‌లో అంతిమ లబ్ధిదారుడు జగనే



**అమరావతి, జూన్ 13:** మద్యపాన నిషేధం చేస్తామని మద్యాన్ని పూర్తిగా ఆదాయ వనరుగా మార్చుకున్నారని గత వైసీపీ ప్రభుత్వంపై సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మద్యం కుంభకోణంలో రూ.3500 కోట్లు దోచుకొని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. మద్యం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారుడు గొడ్డలి పార్టీ నాయకుడు జగనే అని వ్యాఖ్యానించారు. కల్తీ మద్యం తయారు చేసి 30 వేల మంది మహిళల పుస్తెలు తెంచారని దుయ్యబట్టారు. చిన్నాన్నను చంపిన వ్యక్తికి ప్రజల ప్రాణాలు ఒక లెక్క కాదన్నారు.కల్తీ మద్యం ద్వారా దోచుకున్న సొమ్ముతో సినిమాలు, వ్యాపారాలు చేశారని మంత్రి తెలిపారు. వైసీపీ మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు మద్యం రవాణా దోపిడీ చేశారని ఆరోపించారు. డొల్ల కంపెనీల ద్వారా రవాణా ఛార్జీలు పెంచి రూ.400 కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో సురక్ష యాప్ ద్వారా నాణ్యమైన మద్యం అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రజలు గొడ్డలి పార్టీని తిరస్కరించిన విషయాన్ని గొడ్డలి పార్టీ నాయ కులు గుర్తు చేసుకోవాలని అన్నారు.

# అమరావతి నిర్మాణాలపై తప్పుడు ప్రచారం మానుకోవాలి



**అమరావతి, జూన్ 13 :** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణాలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంత్రి నారాయణ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అమరావతి హ్యాపీనెస్ట్ గృహాల నిర్మాణ వ్యయం కేంద్ర ప్రాజెక్టుల కంటే తక్కువని స్పష్టం చేశారు. హ్యాపీనెస్ట్ గృహాల నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు రూ.3, 393 మాత్రమే ఖర్చు అవుతోందని వివరించారు. అమరావతిలో మంత్రి ఈరోజు (శనివారం) పర్యటించారు. అమరావతిలో కొండవీటి వాగు.. పాల వాగులపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు.అసత్య ప్రచారాలు మానుకోవాలి..కేంద్ర నివాస సముదాయాల వ్యయం చదరపు అడుగుకు రూ.3, 945 ఖర్చు చేస్తున్నట్లు మంత్రి నారాయణ వివరించారు. గెజిటెడ్ అధికారుల నివాసాల కోసం రూ.1003 కోట్లతో టెండర్ వేయగా చదరపు అడుగుకు రూ.3,684 మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. సెంట్రల్ గవర్నమెంట్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌కి రూ.1234 కోట్లతో టెండర్ వేయగా, చదరపు అడుగుకు రూ3,945 ఖర్చు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. రాజధాని అభివృద్ధిలో భాగంగా సీఆర్డీఏ ఆధ్వర్యంలో వాగులపై 43 వంతెనలు, ఎల్పీఎస్ లేఅవుట్లలో మరో 26 వంతెనలు నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వివరాలు తెలుసుకున్న తర్వాత అయినా ప్రతిపక్ష నేత అమరావతి నిర్మాణాలపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.వేగంగా 69 వంతెనల నిర్మాణ పనులు..అమరావతిలో 69 వంతెనల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వంతెనల వద్ద మట్టి, తాత్కాలిక కట్టలు తొలగించాలని అధికారులకు సూచించారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కాలువల పనులపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని దిశానిర్దేశం చేశారు. అవసరమైతే జేసీబీలతో వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఏడాది నాటికి ఎక్కువశాతం వంతెనల పనులు పూర్తి కానున్నాయని మంత్రి నారాయణ వివరించారు

# ఏపీ అభివృద్ధిని గొడ్డలి పార్టీ అడ్డుకుంటోంది.



**అమరావతి, జూన్ 13 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపైఆంధ్రప్రదేశ్ గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్య నిషేధ హామీని తుంగలో తొక్కి, కల్తీ మద్యంతో 30 వేల మంది ప్రాణాలను గొడ్డలి పార్టీ బలితీసుకుందని ధ్వజమెత్తారు. (శనివారం) అమరావతి వేదికగా కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. బాబాయి హంతకులను కాపాడుతూ, న్యాయం కోరిన సొంత చెల్లికే జగన్ వెన్నుపోటు పొడిచారని ఆగ్రహించారు. విద్యుత్ ఛార్జీలను 9 సార్లు పెంచి, ప్రజలపై రూ.32 వేల కోట్ల మోయలేని భారం మోపారని దుయ్యబట్టారు. మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ హామీలను అటకెక్కించి ఐదేళ్లలో 4,100 మంది నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమయ్యారని విమర్శించారు.12 లక్షల మంది భవితను అంధకారం చేశారు..జీఓ నంబర్ - 117 తీసుకువచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ప్రభుత్వ స్కూళ్లను మూసివేసి, 12 లక్షల మంది భవితను అంధకారం చేశారని దుయ్యబట్టారు. బీసీల స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34శాతం నుంచి 24శాతానికి కుదించి వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం చేసిన ఘనత జగన్‌దేనని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీశారని ఆగ్రహించారు. 2024 ఎన్నికల్లో 94 శాతం స్థానాలతో కూటమికి చరిత్రాత్మక విజయం అందించి.. జగన్ అరాచక పాలనకు ఏపీ ప్రజలు స్వస్తి పలికారని ప్రస్తావించారు. గత ఐదేళ్ల విధ్వంసాన్ని తుడిచేస్తూ.. రెండేళ్ల కూటమి పాలనలో రాష్ట్రంలో అద్భుతమైన సంక్షేమం, ప్రగతి పథంలో ప్రయాణిస్తోందని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వ సానుకూల విధానాల వల్ల, రెండేళ్లలో దేశానికి వచ్చిన మొత్తం విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే దక్కాయని వివరించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 65 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. రెండేళ్లలో తమ ప్రభుత్వంలో రూ. 65 వేల కోట్లని నేరుగా పేదలకు పంపిణీ చేశామని వెల్లడించారు.
21 లక్షల ఉద్యోగాలని కల్పిస్తాం..కూటమి ప్రభుత్వ తొలి సంతకంతో మెగా డీఎస్సీ ఫైలుపై ఆమోదం పొందిన తర్వాత.. 16,430 ఉపాధ్యాయ, 6,000 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేశామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం (స్త్రీ శక్తి) ద్వారా ఇప్పటివరకు 71 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని వెల్లడించారు. దీపం-2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ.. ఇప్పటివరకు 4.26 కోట్ల సిలిండర్లను విజయవంతంగా అందజేశామని అన్నారు. 24 నెలల స్వల్ప వ్యవధిలోనే రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని వివరించారు. 21 లక్షల ఉద్యోగాల కల్పనకు పక్కా ప్రణాళిక చేస్తున్నామని తెలిపారు. జగన్ హయాంలో 85శాతం హామీలను తుంగలో తొక్కితే.. కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే 90శాతం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చిందని ఉద్ఘాటించారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఏపీ అభివృద్ధిని గొడ్డలి పార్టీ అడ్డుకుంటోందని ధ్వజమెత్తారు. గొడ్డలిపార్టీ దొంగనాటకాలు ఆడుతూ మరొకసారి ప్రజలను మోసం చేయాలని చూస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మాజీ ఎంపీ కేశినేని నానిపై కేసు నమోదు



**అమరావతి, జూన్13:** మాజీ ఎంపీ కేశినేని నా నిపై పోలీసు కేసు నమోదైంది. తనపై సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తు న్నారని ఎంపీ కేశినేని చిన్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత ఏడాది ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో అక్రమంగా తాను లబ్ధి పొందుతున్నట్లు నాని బహిరంగ లేఖ విడుదల చేశారని చిన్ని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బినామీ పేర్లతో ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నట్లు నాని చేసిన ఆరోపణలపై గతంలో చిన్ని లీగల్ నోటీసులు పంపారు.ఆ లీగల్ నోటీసులకు నాని రిప్లై ఇవ్వకపోగా తనపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ కేశినేని చిన్ని పటమట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పటమట పోలీసులు ఖ/ం 204, 351, 352, 353, 356, 61 దీచీూ అండ్ 66, 66(జ ),66(ఐ),67,72 ×ు యాక్ట్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది.

# 200 రోజులకు పైగా జైలులో ఉన్న మావోయిస్టులు - నలుగురికి బెయిల్ మంజూరు



**విజయవాడ:** గత ఏడాది అరెస్టైన నలుగురు మావోయిస్టులకు మచిలీపట్నం జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. పొడియం రెంగు అలియాస్ బీమ (ఏ1), మదకం మదన్ అలియాస్ మదనన్న (ఏ2), సోది మనీలా (ఏ3), సోది మంగి (ఏ4)లకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గోపీ షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.గత ఏడాది నవంబర్‌లో అరెస్టు : గత ఏడాది నవంబర్‌లో విజయవాడలోని కానూరు వద్ద ఉన్న కొత్త ఆటోనగర్‌లోని ఓ భవనంలో మావోయిస్టులు బస చేస్తున్నట్లు వచ్చిన పక్కా సమాచారంతో ఆక్టోపస్, గ్రేహౌండ్స్ పోలీసులు విస్తృతస్థాయిలో తనిఖీలు జరిపారు. స్థానిక పోలీసుల సహకారంతో నలువైపుల నుంచి భవనాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ క్రమంలోనే నవంబర్ 18వ తేదీన విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి ఈ నలుగురు మావోయిస్టులను అరెస్టు చేశారు. అనంతరం వారిపై పటమట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి వీరు నెల్లూరులోని కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.డిఫాల్ట్ బెయిల్ కోరుతూ పిటిషన్ : నిందితులు 200 రోజులకు పైగా జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న నేపథ్యంలో డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేయాలని వారి తరఫు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ జిల్లా కోర్టులో పిటిషన్ దాఖల చేశారు. కేసు విచారణలో భాగంగా పోలీసులు దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై కోర్టు కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసి తిరిగి పంపించిందని ఆయన వాదించారు.మావోయిస్టుల తరఫున న్యాయవాది శ్రీనివాస్ మాట్లాడుతూ నిందితులు చాలా కాలంగా జైలులో ఉన్నారని, చట్టపరంగా వారికి డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేయాల్సిన అవసరం ఉందని వాదించారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ప్రభావంతో మావోయిస్టులు ఆయుధాలు వదిలి లొంగిపోతున్న పరిస్థితులు ఏర్పడ్డాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# ఒడిశా ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది.



రాజకీయాలకు దూరంగా ఉం లక్షలాది మంది అర్హులైన విద్యార్థులకు మంచి అవకాశంటున్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్‌గా ఉంటున్నారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న రాజకీయ పరిణామాలతో పాటుగా ఆయా రంగాలకు సంబంధించిన అంశాలపై స్పందిస్తున్నారు. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తన అభిప్రాయాలను పంచుకుంటున్నారు. ముఖ్యంగా పలు రాష్ట్రాల్లో అమ లవుతున్న మంచి పథకాలు, ఇతర కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ వాటి ఆవశ్యకతను వివరిస్తున్నారు. మిగిలిన రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తే బావుంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఏఐ మంత్రిత్వశాఖ, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బెంగళూరుకు ప్రత్యేకంగా ఓ మంత్రిని కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయాలను ప్రశంసించారు. దేశవ్యాప్తంగా ఈ విధానాలను అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు.విజయసాయిరెడ్డి తాజాగా ఏపీకి పొరుగున ఉన్న ఒడిశా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు. 'ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో కేజీ నుండి పీజీ వరకు విద్యను ఉచితంగా అందించాలన్న ఒడిశా నిర్ణయం స్వాగతించదగిన నిర్ణయం. ఇది లక్షలాది మంది అర్హులైన విద్యార్థులకు మంచి అవకాశం. ప్రతిభకు, అవకాశానికి ఆర్థిక స్థోమత ఎప్పుడూ అడ్డుగా నిలవకూడదు. ఇతర రాష్ట్రాలు కూడా దీనిని అనుసరించాలి' అని విజయసాయిరెడ్డి సలహా ఇచ్చారు.'ట్రంప్ వలస విధానాల (ఇమ్మిగ్రేషన్ పాలసీ) కారణంగా, అమెరికా నుంచి భారీ స్థాయి లో భారత్‌కు వలసలు పెరుగుతున్నాయి. భారతదేశంలో తెలివైన, ప్రతిభావంతులైన వారికి ఆవిష్కరణ, పరిశోధన, వ్యవస్థా పకతను ప్రోత్సహించే ఒక వ్యవస్థ అవస రం. గౌరవనీయ ప్రధానమంత్రి, కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ గారికి ఇది నా విజ్ఞప్తి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తిరిగి వస్తున్నవారిలో ప్రతిభను వినియోగి ంచుకునేలా చూడాలి' అంటూ ట్వీట్ చేశారు.'ఆంధ్రప్రదేశ్ కొత్త ఏవియేషన్ పాలసీ సాధ్యాసాధ్యాలపై అంచనా అవస రం ఉంది. ఇప్పటికే ఉన్న 6 విమా నాశ్రయాలకు అదనంగా మరో 9 కొత్త విమానాశ్రయాల కోసం ప్రతిపాదించారు. కొత్త విమానాశ్రయాల కోసం వేల కోట్ల రూపాయలు కేటాయించే ముందు.. ఇప్పటికే ఉన్న విమానాశ్రయాలను విస్తరించి, ఆధునీకరించడం వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయని గమనిస్తే మంచిది' అని విజయసాయిరెడ్డి హితవు పలికారు

TGTEL/25/A1132
మనవాణికి
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ.. ఫైన్ విధించిన న్యాయస్థానం






**హైదరాబాద్ :** చెరువుల సంరక్షణ, అక్రమ కట్టడాల కూల్చివేతలతో హాట్ టాఫిక్‌గా మారిన హైడ్రాకు ఈసారి న్యాయస్థానంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడం, గడువులోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడంపై ఉన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. హైదరాబాద్ వెంగళరావునగర్‌లో సర్వే నం.45లోని రెండెకరాల వివాదాస్పద భూమికి సంబంధించి కౌంటర్లు దాఖలు చేయాలన్న ఆదేశాలు అమలు చేయని కారణంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు రూ.50 వేల జరిమానా విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పెనాల్టీ మొత్తాన్ని ప్రధాన న్యాయమూర్తి సహాయ నిధికి చెల్లించిన తరువాతే వారి కౌంటర్లను రికార్డుల్లోకి స్వీకరించాలని హైకోర్టు రిజిస్ట్రీని స్పష్టంగా ఆదేశించింది. ఈ వివాదానికి సంబంధించిన వివరాల్లోకి వెళితే.. వెంగళరావునగర్‌లోని సర్వే నం.45 పరిధిలోని భూమిపై గతంలోనే స్టేటస్ కో కొనసాగించాలంటూ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అయితే ఈ ఆదేశాలు అమలులో ఉన్నప్పటికీ మార్చి 18న హైడ్రా బృందాలు అక్కడికి చేరుకుని కాంపౌండ్ వాల్‌ను కూల్చివేయడమే కాకుండా.. అది హైడ్రా పరిధిలోని భూమి అంటూ బోర్డులు ఏర్పాటు చేశాయి. కోర్టు ఆదేశాల ఉల్లంఘనను సవాలు చేస్తూ బాధితుడు మహమ్మద్ షఫహతుల్లా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనికి సంబంధించి గతంలో వేర్వేరుగా దాఖలైన పిటిషన్‌లపై విచారణ జరిపిన జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్.. ఆరోపణలపై పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని హైడ్రాను ఆదేశించారు. అయినప్పటికీ హైడ్రా స్పందించకపోవడంతో గత ఏప్రిల్ 8న చివరిగా మరో అవకాశం ఇచ్చారు. తదుపరి విచారణ నాటికి కౌంటర్లు వేయకపోతే హైడ్రా కమిషనర్ వ్యక్తిగతంగా కోర్టుకునాటికి కౌంటర్లు వేయకపోతే హైడ్రా కమిషనర్ హాజరుకావాల్సి ఉంటుందని కూడా అప్పట్లో హెచ్చరించారు. ఇటీవల ఈ అంశం మళ్లీ న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ వద్దకు విచారణకు వచ్చింది. ఈసారి కూడా హైడ్రా తరఫున సరైన సమాధానం రాకపోవడంపై న్యాయమూర్తి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, హైడ్రా తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ తాము ఇప్పటికే కౌంటర్లు దాఖలు చేశామని.. అవి ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయని కోర్టుకు వివరించారు. దీనిపై న్యాయమూర్తి స్వయంగా పరిశీలించగా.. హైడ్రా దాఖలు చేసిన కౌంటర్లలో అనేక లోపాలు ఉండటం వల్ల, సాంకేతిక కారణాలతో రిజిస్ట్రీ వాటిని ముందే తిరస్కరించిందని తేలింది.న్యాయస్థానం ఇచ్చిన గడువులను, హెచ్చరికలను నిర్లక్ష్యం చేయడం సమర్థనీయం కాదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. దీంతో ఈ పిటిషన్‌లపై తుది విచారణను ఈ నెల 15కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో హైడ్రా కమిషనర్‌కు రూ.50 వేల జరిమానా విధిస్తూ సదరు మొత్తాన్ని సీజే సహాయ నిధికి జమ చేసి ఆ రశీదును సమర్పించిన తర్వాతే వారి కౌంటర్లను అధికారికంగా స్వీకరించాలని రిజిస్ట్రీకి కఠిన ఆదేశాలు జారీ చేశారు.

# జిల్లా మంత్రులు ఇద్దరు అసమర్థులే



**నల్గొండ :** జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు అసమర్థులేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. జిల్లాకు సీఎం ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇవ్వలేదని, నిధుల సాధనలోనూ జిల్లా మంత్రులు విఫలం చెందారని దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ప్రత్యేక ఓటర్ జాబితా పరిశీలన , పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదుపై నియోజకవర్గ స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో బీఆర్ఎస్ బూత్ ఏజెంట్లు ప్రతి రోజు బీఎల్‌వోతో పాటే ఇల్లులు తిరుగుతూ అన్ని పరిశీలించాలని సూచించారు. అందరి ఓట్లు కాపాడేలా పకడ్బందీగా పని చేయాలని, అనుమానం వస్తే వెంటనే ఆర్డీవోకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేయాలని సూచించారు. ఈ నెల 17న పెద్ద స్కామ్ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నల్గొండకు వస్తున్నాడని తెలిపారు. హ్యాంరోడ్లు అన్ని వట్టివేనని, కమిషన్ల కోసమే హంగామా సృష్టిస్తున్నారని విమర్శించారు. కోతల వెంకట్ రెడ్డి ప్రజలను మోసం చేసేందుకు డ్రామాలు అడుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ నల్గొండకు వచ్చిన ప్రతిసారి నిధులిచ్చి అభివృద్ధి చేశారని , మెడికల్ కాలేజీలు, భగీరథ పథకం, రూ.1300 కోట్లతో నల్గొండ పట్టణం అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.యితే ఇద్దరు మంత్రులు స్కామ్ లు, మిల్లర్ల వద్ద మూడుపులు తీసుకుంటూ చేస్తూ ఆరోపించారు.పోయేలా ఉన్న మంత్రి పదవిని కాపాడుకునేందుకు కోమటిరెడ్డి రేవంత్‌ను కాకా పెట్టేందుకు సభ పెడుతున్నారని అనుమానం వ్యక్తం చేశారు.తన తమ్ముడికి పదవి వచ్చి తన పదవి పోయేలా ఉందని,అందుకే హడావుడి చేస్తూ షో పుటప్ చేస్తున్నారని విమర్శించారు.

# శేరిలింగంపల్లి కాంగ్రెస్‌లో ముసలం సీఎం సమావేశంతో బయటపడిన అసంతృప్తి



**శేరిలింగంపల్లి జోన్ , జూన్ 12:** శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విబేదాలు రోజురోజుకు ముదురుతున్నట్లు కనిపి స్తోంది. ఇటీవల ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశం అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తల మధ్య అసంతృప్తి బహిర్గ తమైందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు సరైన గుర్తింపు దక్కడం లేదని, ఎన్నికల సమ యంలో పార్టీ అభ్యర్థి విజయానికి శ్రమించిన వారిని పక్కనబెట్టి, గతంలో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి పరోక్షంగా కారణమైన వ్యక్తులకు ప్రాధాన్యం పెరుగుతోందని కొందరు నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.ప్రత్యేకంగా ఇటీవల జరిగిన ముఖ్యమంత్రి సమావేశంలో కాంగ్రెస్‌కు సుదీర్ఘకాలంగా సేవలందించిన పలువురు నాయకులకు తగిన ప్రాధాన్యం లభించలేదని, అయితే ఇతర పార్టీల నుంచి ఇటీవల చేరిన వారికి అధిక ప్రాధాన్యం దక్కిందనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. దీంతో అసలు కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తి పెరిగినట్లు తెలుస్తోంది. ఇక శేరిలింగంపల్లి రాజకీయ సమీకరణల్లో ఇటీవల చోటుచేసుకున్న మార్పులు కూడా చర్చనీయాంశంగా మారాయి. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యే, పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరడం తెలిసిందే. అయితే రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే అవకాశం ఎవరికి దక్కుతుందనే అంశంపై ఇప్పటికే అంతర్గత మొదలైందనే ప్రచారం జరుగుతోంది.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ సూపర్ గిఫ్ట్



**హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతమైన 12 ఏళ్ల పాలనా స్ఫూర్తిని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో స్వచ్ఛ పాఠశాల అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తన నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పరిశుభ్రంగా ఉండేలా శుభ్రతా చర్యలు చేపట్టారు. ఈ పిలుపులో భాగంగా ఇవాళ ఉదయం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కేంద్రమంత్రి చేరుకున్నారు.అక్కడ ఆయన స్వయంగా చీపురు పట్టి తరగతి గదులను ఊడ్చారు. ఆపై వాటర్ పైపు చేతబట్టి బెంచీలు, టేబుళ్ల కింద ఉన్న దుమ్ము, ధూళిని కడిగిపారేశారు. క్లాస్ రూమ్‌లోని మూలమూల కు వెళ్లి మగ్గు, బకెట్ సహాయంతో క్లీన్ చేసి గదులను అద్దంలా మెరిపించారు. మంత్రి స్వయంగా బడిని శుభ్రం చేయడం చూసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆశ్చర్యపోయారు. బండి సంజయ్ ఇచ్చిన పిలుపుతో నియోజ కవర్గవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు తమ సొంత ఖర్చులతో చీపుర్లు, బకెట్లు కొనుగోలు చేసి ప్రభుత్వ స్కూళ్లను శుభ్రం చేసే మహా యజ్ఞంలో భాగస్వాములయ్యారు. దీనికోసం ముందురోజే నియోజకవర్గంలో టిఫిన్ బైఠక్ నిర్వహించి ప్రణాళికలు సిద్ధం చేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ వాతావరణాన్ని చూడకూడదన్నారు. దేశవ్యాప్తంగా మోదీ 12 ఏళ్ల పాలనపై ఉత్సవాలు జరుగుతున్నాయని చెప్పారు. కానీ కరీంనగర్‌లో వినూత్నంగా మన పిల్లలు చదువుకునే బడులను బాగు చేసుకోవా లని సంకల్పించామన్నారు. ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమానికి టీచర్లు, విద్యార్థులు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా సహకరిస్తున్నారన్నా రు. కేవలం శుభ్రం చేయడమే కాదు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి ఎల్లుండి నుంచి గ్రామాలు, మండలాల్లో భారీ ర్యాలీలు నిర్వహించబోతున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారుటో డ్రైవర్-తో బండి సంజయ్ స్పెషల్ ముచ్చట్లుప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతి కోసం మరిన్ని విప్లవాత్మక నిర్ణయా లు తీసుకోబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఈసారి కూడా ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా.. టెన్త్ విద్యార్థులందరి విద్యాభారాన్ని తగ్గించేందుకు, తన కేంద్ర మంత్రి వేతనం నుంచి వారి పదో తరగతి బోర్డు పరీక్ష ఫీజులను పూర్తిగా తానే చెల్లిస్తానని బండి సంజయ్ ప్రకటన చేశారు. త్వరలోనే నియోజకవర్గంలోని స్కూళ్ల సమస్యలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, కేంద్ర నిధుల ద్వారా వాటి ఎచర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

# 'ఫీజు రీయింబర్స్‌మెంట్' కొత్త జీవోలు సరే ఆలస్యమైతే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్న ప్రైవేటు కళాశాలలు




**హైదరాబాద్ :** ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై ప్రభుత్వం కొ త్త నిబంధనలు తీసుకొచ్చింది. ఇకపై నేరుగా విద్యార్థుల అకౌంట్‌కే ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని వేయనున్నట్టు స్పష్టం చేసింది. విద్యా ర్థి దరఖాస్తు చేసుకున్న తేదీకి అనుగుణంగా ఎప్పటిలోపు నిధులు విడుదల చేస్తారన్న అం శంపైనా నిర్ణీత షెడ్యూల్‌ని సైతం విడుదల చేసింది. ఇకపై ఫీజు రీయింబర్స్‌మెంట్ విష యంలో ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్ట మైన విధానాలు అవలంబిస్తున్నట్టు పేర్కొం ది. పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించటమే లక్ష్యంగా సర్కారు తీసుకువచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై గత కొంతకా లంగా అటు విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశా లల యాజమాన్యాల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రభుత్వం కొత్త జీఓలతో చెక్ పెట్టింది. విద్యార్థులు, కళాశాలల యాజమా న్యాలకు కాస్త ఊరట కలిగిస్తూ జీఓ నెం 8, జీఎం నెం 9 తీసుకొచ్చింది. వీటి ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో కొత్త విధానం అమలు చేయనున్నట్టు ప్రకటించింది. మరి ఇవి ఏ మేరకు మేలు చేస్తాయి ఫీజు రీయింబర్స్‌మెం ట్‌పై ఇంత పెద్ద చర్చ జరగటానికి ఉన్న కారణాలేమిటి అనే అంశాలను తెలుసుకుం దాం.యజమాన్యాలకు ఊరటనిచ్చిన ప్రభుత్వ జీవో : అందరికీ నాణ్యమైన, సమాన విద్యా అవకాశాలు ఉండాలన్న లక్ష్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సమయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టారు. నాటి నుంచి రాష్ట్ర విభజన తర్వాత కూడా తెలంగాణ ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగిస్తోంది. గత ఐదేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కావటం లేదంటూ పలుమార్లు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఆందోళన బాట పట్టాయి. ఇప్పటికే సుమారు రూ.8600 కోట్ల మెంట్‌బకాయిలు ఉన్నాయని ఇక 2026-27 విద్యా సంవత్సరానికి జీరో ఫీజుతో విద్యార్థులు కళాశాలలకు వస్తే తాము తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందంటూ కోర్టు మెట్లెక్కాయి. దీంతో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న పరిస్థితి.ఈ ఏడాది ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యే నాటికి ఈ అంశంపై స్పష్టత వస్తుందా అనే అంశం సర్వత్రా చర్చనీయమైంది. ఒక వేళ ప్రభుత్వం పట్టు వీడకపోతే జీఓ నెంబర్ 7ని కొనసాగిస్తే ఏంటి పరిస్థితి అని విద్యార్థులు ఆందోళన చెందారు. కోర్టు నెల 24న ఇదే అంశంపై హియరింగ్ ఉండటంతో కోర్టు ఏం చెబుతుందని కళాశాలలు ఆందోళన చెందాయి. అయితే ఈ సమస్యకు చెక్ పెడుతూ ప్రభుత్వం కొత్త జీవోలను తీసుకొచ్చింది. జీఓ నెంబర్ 8, 9లను విడుదల చేసింది.ఫీజు రీయింబర్ంట్ నేరుగా విద్యార్థి ఖాతా : ఎంతో కాలంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించిన ఫీజుల విడుదల అంశంపై ప్రభుత్వం కొత్త జీవోల ద్వారా స్పష్టత ఇచ్చింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ కష్టాలకు చెక్ పెడుతూ ఇకపై ఏడాదికి మూడు సార్లు నిధులను విడుదల చేసేలా షెడ్యూల్?ని విడుదల చేసింది. విద్యార్థి అడ్మిషన్లు తీసుకున్న సమయం ఆధారంగా ఏ విద్యార్థికి ఎప్పుడు ఫీజు అందుతుందో స్పష్టత ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు ఇప్పటి వరకు కళాశాలల అకౌంట్లో వేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బును ఇకపై నేరుగా డీబీటీ విధానంలో విద్యార్థి ఖాతాలోనే వేయనుం ది. 2026 - 27 విద్యా సంవత్సరం నుంచే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులందరికీ ఈ రూల్స్ వర్తించనున్నాయి.

# హైదరాబాద్‌లో కలకలం.. అక్రమంగా చొరబడ్డ ఏడుగురు బంగ్లాదేశీయులు అరెస్ట్




**హైదరాబాద్:** అక్రమంగా దేశంలోకి చొరబడిన ఏడుగురు బంగ్లాదేశ్ పౌరులను తెలంగాణ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజులరామారం హెచ్ఏఎల్ ప్రాంతంలో ఓ ఇంట్లో అద్దెకు ఉన్న వీరు.. అక్రమంగా నివసిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో జీడిమెట్ల స్టేషన్ ఎస్‌హెచ్ఓ తన బృందంతో కలిసి అక్కడకు చేరుకుని సోదాలు నిర్వహించడంతో... ఏడుగురు విదేశీయులు అక్కడ ఉన్నట్లు తేలింది. వారిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించగా.. వారి దగ్గర ఎలాంటి పాస్‌పోర్టులు, వీసాలు ,ఇతర అధికారిక పత్రాలు లేవని వెల్లడయ్యింది.వీరంతా భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించి వివిధ ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో బయటపడినట్టు పోలీసులు వివరించారు. అక్రమ చొరబాటుదారులను మెదక్ జిల్లా జోగిపేటలోని డిపోర్టేషన్ సెంటర్‌కు పోలీసులు తరలించారు. అక్కడ నుంచి బంగ్లాదేశ్‌కు పంపే ఏర్పాట్లు చేస్తున్నారు. అదుపులోకి తీసుకున్నవారిలో నలుగురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. ఈ ఆపరేషన్‌లో ఎస్‌వోటీ కూకట్‌పల్లి జోన్ పోలీసులు పాల్గొన్నారు.గతంలోనూ అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులను అదుపులోకి తీసుకున్న సంఘటనలు ఉన్నాయి. గతేడాది ఆగస్టులో 20 మంది బంగ్లాదేశ్ పౌరులను పట్టుకుని సరిహద్దుల్లోని బీఎస్ఎఫ్ బలగాలకు తెలంగాణ పోలీసులు అప్పగించారు. అంతకు ముందు ఏప్రిల్‌లోనూ అక్రమంగా ప్రవేశించే బంగ్లాదేశీయులకు బర్త్ సర్టిఫికెట్ జారీ కేసులో ఆరుగుర్ని పోలీసులు అరెస్టు చేశారు. ఢాకా నుంచి అక్రమంగా కోల్‌కతా మీదుగా హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడ్డ బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ హసిబుల్ కేసు విచారణలో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇద్దరు బంగ్లాదేశ్ పౌరులు సహా ఏడుగుర్ని అరెస్ట్ చేశారు.

# ప్రజలకు తాగునీటిని అందించడంలో కాంగ్రెస్ విఫలం




**అమీర్‌పేట :** బీఆర్ఎస్ మాజీ మంత్రి , సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్)నివారం అమీర్‌పేట డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యల గోడును విన్నవించుకున్నారు. తమకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వంలో ఏనాడు త్రాగునీటి ఇబ్బందులు ఏర్పడలేదని పేర్కొన్నారు. ప్రజల నిత్య అవసరాలను తీర్చుకోవడానికి నీరు తప్పనిసరని అలాంటిది నెలన్నర రోజులుగా డివిజన్ వాసులు తాగునీటి కోసం తంటాలు పడుతున్నారని వెల్లడించారు.ప్రజల నల్లాలకు సరఫరా చేయడానికి లేని నీరు ట్యాంకర్ల ద్వారా చేసేందుకు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. హైదరాబాద్ నగర ప్రజలకు నీరు సరఫరా చేయలేమని ముఖ్యమంత్రి ప్రకటించి తమ అసమర్ధతను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

# పదవీ విరమణ వయసు 65 ఏళ్లకు పెంపు.




**హైదరాబాద్ :** ఉద్యోగుల, అధ్యాపకుల పదవీ విరమణ వయసు పెంపుదల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. రిటైర్మెంట్ వయసును నిర్ణయించడం లేదా పెంచడం అనేది పూర్తిగా ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, చట్ట పరిధిని దాటి ఇందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని హైకోర్టు స్పష్టం చేసింది. ఉన్నత విద్యామండలి పరిధిలోని యూనివర్సిటీల ప్రొఫెసర్లకు పదవీ విరమణ వయసును 60 నుంచి 65 ఏళ్లకు పెంచుతూ గతేడాది ప్రభుత్వం జారీ చేసిన జీవో 3ని తమకూ వర్తింపజేయాలంటూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. వ్యవసాయ, వెటర్నరీ, హార్టికల్చర్ యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు వేర్వేరుగా దాఖలు చేసిన 13 పిటిషన్లపై జస్టిస్ కె.శరత్ విచారణ జరిపి ఈ తుది తీర్పును ఇచ్చారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయ వాదులు కోర్టులో వాదనలు వినిపిస్తూ.. రాష్ట్రంలో మొత్తం 17 యూని వర్సిటీలు ఉండగా.. కేవలం ఈ మూడు యూని వర్సిటీలను వ్యవసాయ, వెటర్నరీ, హార్టిక ల్చర్ మినహాయించి మిగిలిన అన్ని వర్సిటీల్లో పదవీ విరమణ వయసును 65 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిం దని కోర్టుకు వివరించారు. ఒకే రకమైన విదా ్యంస్థలు, విధులు నిర్వహిస్తున్న తమ పట్ల వివక్ష చూపడం రాజ్యాంగ విరుద్ధమని వాదించారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ఉన్నత విద్యామండలి పరిధిలోని వర్సిటీలకు మాత్రమే జీవో 3 వర్తిస్తుందని స్పష్టం చేశారు. వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖల పరిపాలనా నియంత్రణలో నడిచే ఈ మూడు ప్రత్యేక వర్సిటీలకు ఆ జీవో వర్తించదని వీటికి ప్రత్యేక నియామక, సేవా నిబంధనలు ఉంటాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరుపక్షాల సుదీర్ఘ వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ కె.శరత్.. ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించారు. పదవీ విరమణ వయసు పెంపు విషయంలో కోర్టులు కొత్తగా చట్టాలు చేయలేవని ఈ విషయంలో ప్రభుత్వాలదే తుది నిర్ణయమని సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో ఇప్పటికే స్పష్టం చేసిందని గుర్తుచేశారు. ప్రభుత్వ నిర్ణయాలు పూర్తిగా ఏకపక్షంగా, రాజ్యాంగంలోని అధికరణ 14కు స్పష్టమైన విరుద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే న్యాయస్థానాల ఉంటుందని పేర్కొన్నారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

## గ్రేమ్ ఆఫ్ థ్రోన్స్‌లో ఆ పాత్రలో నటించాలనుకున్నా



నటి త్రిష కృష్ణన్ గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం, కెరీర్, ఇష్టాలు, అయిష్టాలపై అనేక విషయాలను పంచుకున్నారు. నటిగా ఉండటంలో అత్యుత్తమ విషయం దాని ప్రయోజనాలైతే, చెత్త విషయం ప్రజలు తమ గురించి నిజం కాని విషయాలను ఊహించుకోవడమేనని ఆమె పేర్కొన్నారు. త్రిష తన అభిమాన హెయిర్ కలర్ బటర్ స్కాచ్ అని, న్యూయార్క్ తన అభిమాన హాలిడే స్పాట్ అని, స్కై డైవింగ్ తన అభిమాన అడ్వెంచర్ స్పాట్ అని తెలిపారు. జంతువులంటే తనకు చాలా ఇష్టమని, ఏ జాతి పట్ల కూడా అయిష్టం లేదని అన్నారు. పెంపుడు జంతువుగా కొమోడో డ్రాగన్‌ను కోరుకుంటానని వెల్లడించారు. గేమ్ ఆఫ్ థ్రోన్స్ అభిమానినని, ఆ పాత్రల్లో ఖలీసీని ఎంచుకుంటానని, ఎందుకంటే ఆమె పూర్తి మహిళ అని, ఆ పాత్రలో నటించాలనుకుంటున్నానని త్రిష చెప్పారు. సూపర్ హీరో అయితే అదృశ్యమయ్యే శక్తి కావాలని ఆమె కోరుకున్నారు. త్రిషకు చదవడం చాలా ఇష్టం. ప్రతి ఒక్కరూ చదవాల్సిన మూడు పుస్తకాలుగా ది మాంక్ హూ సోల్డ్ హిస్ ఫెరారీ, ది ఆల్కెమిస్ట్, ది గర్ల్ విత్ ది డ్రాగన్ టాటూలను ఆమె సూచించారు.తన సొంత పాత్రలలో దేనినీ మళ్లీ జీవించాలనుకోవడం లేదని, ప్రపంచం రేపు అంతమైపోతుంటే ఇష్టమైన భోజనాన్ని తినాలని ఆమె ఆకాంక్షించారు. తన మొదటి జ్ఞాపకం గురించి చెబుతూ, కేవలం ఏడాది వయసులో తాతగారితో కలిసి ఒక చిన్న బాత్‌టబ్‌లో కూర్చుని పేపర్ బోట్‌లు తయారుచేయడం గుర్తుందన్నారు. పాఠశాలలో గోడలు దూకి బయటకు వెళ్లి తినేదానినని తన అల్లరి పనులను గుర్తుచేసుకున్నారు. నీటి కింద తనను ఉత్సాహపరిచిన విషయం ఏమిటంటే, అది ఒక ప్రత్యేక గ్రహంలా అనిపించిందని, చాలా రకాల చేపలు, తాబేలు, తిమింగలం వంటివి చూశానని ఆమె తెలిపారు. జీవితం నుండి తొలగించాలనుకునే జ్ఞాపకం ఏదైనా దగ్గరివారు చనిపోయిన ప్రతిసారీ కలుగుతుందని, కానీ అది అనివార్యం కాబట్టి తొలగించలేమని అన్నారు. తన మొదటి సినిమా బ్లాక్‌బస్టర్ సామీ అయినప్పుడు కలిగిన అనుభూతిని ఎప్పటికీ గుర్తుంచుకోవాలనుకుంటున్నానని, అది చాలా ప్రత్యేకమైందని త్రిష చెప్పారు. ఒక సినిమా కోసం సల్మాన్ ఖాన్, రజనీకాంత్ మధ్య ఎంచుకోవాల్సి వస్తే రజనీకాంత్‌ను ఎంచుకుంటానని అన్నారు. పురుషులలో ఆత్మవిశ్వాసం తనకు నచ్చే

## ఆ హీరో అద్భుతమైన వ్యక్తి.. వయసులో చిన్నోడైనా చేతులెత్తి నమస్కరిస్తున్నా.



తనికెళ్ళ భరణి గతంలో ఓ ఇంటర్వ్యూలో సినీ, సామాజిక, ఆధ్యాత్మిక అంశాలపై తన ఆలోచనలను పంచుకున్నారు. ఆయన మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. ముఖ్యంగా, నటుడు ధనుష్‌పై భరణి ప్రశంసల వర్షం కురిపించారు. రజనీకాంత్ అల్లుడైన ధనుష్, ఒక కమర్షియల్ హీరోగా హిందీలో ఏడు కోట్లు పారితోషికం తీసుకుంటున్నప్పటికీ, గత ఐదేళ్లుగా కేవలం రెండు కోట్ల బడ్జెట్‌తో చిన్న డైరెక్టర్లతో సినిమాలు నిర్మిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ చిత్రాలన్నీ దాదాపు 10 కోట్లు సంపాదించడమే కాకుండా, అవార్డులు, నేషనల్ అవార్డులను కూడా గెలుచుకున్నాయని అన్నారు. ఇది "నువ్వు వ్యాపారం చేయకు, చేయించు. మాకియ్యి, మేం చేస్తాం" అనే అద్భుతమైన కాన్సెప్ట్ అని, ఇందులో రిస్క్ తక్కువని భరణి అభిప్రాయపడ్డారు. పెద్ద స్టార్ డైరెక్టర్లు కూడా ఈ మార్గాన్ని అనుసరిస్తున్నారని పేర్కొన్నారు. ఒక్కసారి ముందుకు వెళ్ళిన వారు మళ్లీ వెనక్కి రావడం కష్టమని, అలాగే సినిమా ఇండస్ట్రీకి వెళ్ళిన వారు నాటకాలు రాయరనే అభిప్రాయాన్ని ఖండించారు.ఆధ్యాత్మిక విషయాలపై భరణి తన స్పష్టమైన అభిప్రాయాలను వెల్లడించారు. మానవ సేవనే మాధవ సేవ అని నమ్ముతానని అన్నారు. కేవలం మనిషికి మాత్రమే కాకుండా, ప్రాణుల పట్ల, చెట్ల పట్ల కూడా మానవత్వాన్ని చూపాలని, చెట్లను పెంచాలని సూచించారు. మన భారతీయ తత్వంలో చెట్టు, పిట్ట, పుట్ట, గుట్ట దేన్నైనా పూజిస్తామని, ఇది

## భలే ఉంది మావ..! పెద్ది సినిమాలో జాన్వీ ఫ్రెండ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన పెద్ది సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కిన పెద్ది సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది.. మొదటి షో నుంచే ఈ సినిమా బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. విలేజ్ బ్యాక్డ్రాప్ తో తెరకెక్కిన ఈ సినిమాలో రామ్ చరణ్ తన నటనతో ఆకట్టుకున్నాడు. జూన్ 4న (నేడు) పెద్ది సినిమా వరల్డ్ వైడ్ గా విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది.ఈ సినిమా ఒక స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కించాడు బుచ్చిబాబు. ఈ సినిమాలో క్రికెట్, కుస్తీ, కబడ్డీ వంటి వివిధ ఆటలు చూపించారు. రామ్ చరణ్ ఒక 'ఆట కూలీ' పాత్రలో కనిపించి మెప్పించాడు. పాన్ ఇండియా వైడ్ గా విడుదలైన పెద్ది సినిమా అన్ని ఏరియాల నుంచి బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. జూన్ 3న ఈ సినిమా ప్రీమియర్ షోలకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడంతో జూన్ 3 రాత్రి షోలు పడ్డాయి. ఈ సినిమా ఒక స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కించాడు బుచ్చిబాబు. ఈ సినిమాలో క్రికెట్, కుస్తీ, కబడ్డీ వంటి వివిధ ఆటలు చూపించారు. రామ్ చరణ్ ఒక 'ఆట కూలీ' పాత్రలో కనిపించి మెప్పించాడు. పాన్ ఇండియా వైడ్ గా విడుదలైన పెద్ది సినిమా అన్ని ఏరియాల నుంచి బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. జూన్ 3న ఈ సినిమా ప్రీమియర్ షోలకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడంతో జూన్ 3 రాత్రి షోలు పడ్డాయి. ఈ సినిమాకు ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందించారు. సినిమా రిలీజ్ కు ముందే విడుదలైన సాంగ్స్ సినిమా పై హైప్ ను క్రియేట్ చేసింది. ముఖ్యంగా చికిరి చికిరి అనే సాంగ్ థియేటర్స్ లో బ్లాస్ట్ అవుతుంది. ఈ సాంగ్ కు థియేటర్స్ లో తెగ సందడి చేస్తున్నారు. ఈసాంగ్ లో చరణ్ డాన్స్ తో అదరగోట్టారు. అలాగే జాన్వీ తన అందాలతో కవ్వించింది.ఈ సినిమాకు ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందించారు. సినిమా రిలీజ్ కు ముందే విడుదలైన సాంగ్స్

## వెల్ కమ్ అంటూ ఆ ఇద్దరిని ఇసుకలో పాతిపెట్టిన అనిల్ రావిపూడి.



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ సినిమా కోసం సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నిజానికి అనిల్ రావిపూడి సినిమాలపై ముందు నుంచి ప్రేక్షకులలో మంచి క్యూరియాసిటీ ఉంటుంది. అలాగే ఆయన చేసే ప్రమోషన్స్ సైతం మూవీపై హైప్ క్రియేట్ చేస్తాయి. సరికొత్త కంటెంట్ తో తన సినిమాను జనాల్లోకి తీసుకెళ్తారు. ఇదివరకే వెంకీ, కళ్యాణ్ రామ్ కాంబోలో సినిమా రాబోతుందని తనదైన స్టైల్లో ప్రకటించారు. తాజాగా ఈ సినిమాలో మ్యూజిక్ డైరెక్టర్ గురించి చెబుతూ షేర్ చేసిన వీడియో ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లోకి తాజాగా ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్, నటుడు జీవీ ప్రకాష్ కుమార్ అధికారికంగా ఎంట్రీ ఇచ్చారు. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి తనదైన శైలిలో విడుదల చేసిన వెల్కమ్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.సాధారణంగానే అనిల్ రావిపూడి సినిమాల్లో వినోదం, కామెడీకి పెద్ద పీట వేస్తుంటారు. ఇప్పుడు ఈ కొత్త సినిమా కోసం ఆయన జీవీ ప్రకాష్‌ను ఆహ్వానించిన తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. వీడియోలో అనిల్ రావిపూడి తనదైన ఫన్నీ మార్కుతో జీవీ ప్రకాష్‌ను టీమ్ లోకి స్వాగతించారు. జంధ్యాల తెరకెక్కించిన సినిమాలోని ఒక క్లాసిక్ సీన్ ను రీక్రియేట్ చేస్తూ సముద్ర తీరాన ఉన్న ఇసుకలో మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ ను తలవరకు ముంచేశారు. మరోవైపు అటు లిరిక్ రైటర్ అనంత శ్రీరామ్ ను సైతం తల వరకు ఇసుకలో ముంచేశారు. ఇద్దరితో కలిసి తనదైన స్టైల్లో మాట్లాడుతూ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. సంగీతంతో మ్యాజిక్ చేయగల జీవీ ప్రకాష్ రాకతో, ఈ సినిమాలోని పాటలు, నేపథ్య సంగీతం ఏ స్థాయిలో ఉండబోతున్నాయో ఊహించుకోవచ్చని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.వెంకటేష్-అనిల్ రావిపూడి కలయికలో ఇప్పటికే 'ఎఫ్ 2', 'ఎఫ్ 3' వంటి బ్లాక్ బస్టర్ విజయాలు ఉన్నాయి. ఈసారి హ్యాట్రిక్ కొట్టాలనే లక్ష్యంతో ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ సంగీతం అందిస్తుండటంతో, టెక్నికల్ పరంగా కూడా సినిమా మరో స్థాయికి వెళ్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. వైవిధ్యమైన కథాంశంతో, పూర్తిస్థాయి వినోదభరితమైన చిత్రంగా ఇది రూపొందనుంది. ప్రస్తుతం ఈ సినిమాకు

## ఆ హీరో నా ఫస్ట్ క్రష్.. ఎప్పటికైన అతడితో డేట్‌కు వెళ్తాను.



టాలీవుడ్‌లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా దూసుకుపోతోంది పంజాబీ ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. 'హిట్ 2', 'గుంటూరు కారం', 'లక్కీ భాస్కర్' వంటి చిత్రాలతో వరుస విజయాలను అందుకుంటూ ఇండస్ట్రీలో 'లక్కీ ఛామ్'గా మారిపోయింది. కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా కోలీవుడ్‌లోనూ (తమిళ పరిశ్రమ) విజయ్ దళపతి సరసన నటించి అక్కడి ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. ఈ క్రమంలోనే కోలీవుడ్ స్టార్ హీరో శింబు గురించి మీనాక్షి చౌదరి చేసిన కొన్ని క్రేజీ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరికి ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. "ఒకవేళ మీరు సినీ పరిశ్రమకు చెందిన ఏ హీరోతోనైనా 'మూవీ డేట్' (సినిమాకు వెళ్లడం) కి వెళ్లాల్సి వస్తే.. ఎవరిని ఎంచుకుంటారు?" అని యాంకర్ అడిగారు. దీనికి మీనాక్షి ఏమాత్రం తడుముకోకుండా, ఎంతో ఉత్సాహంగా కోలీవుడ్ స్టార్ హీరో శింబు పేరును చెప్పింది. "నేను మూవీ డేట్‌కు వెళ్లాలనుకుంటే ఖచ్చితంగా శింబు సార్‌తోనే అంటే తనకు చాలా ఇష్టమని ఈ బ్యూటీ పేర్కొంది. శింబుపై మీనాక్షి చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.ముఖ్యంగా శింబు అభిమానులు ఈ వ్యాఖ్యలపై హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ఇద్దరి కాంబినేషన్‌లో ఒక సినిమా వస్తే చూడాలని ఉందం టూ కామెంట్లు పెడుతున్నారు. కాగా, ప్రస్తుతం కోలీవుడ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం... దర్శకుడు అశ్వత్ మరిముత్తు నేతృత్వంలో శింబు నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'ఎస్‌టిఆర్ 49' లో మీనాక్షి చౌదరి కథానాయికగా నటించే గోల్డెన్ ఛాన్స్ కొట్టేసినట్లు టాక్ నడుస్తోంది. ఈ సినిమా గురించిన చర్చల నేపథ్యంలోనే ఆమెకాంబినేషన్‌లో ఒక సినిమా వస్తే చూడాలని ఉందంటూ కామెంట్లు పెడుతున్నారు. కాగా, ప్రస్తుతం కోలీవుడ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం...

## బిగ్ బాస్ 10 కంటెస్టెంట్ల జాబితాలో పండు మాస్టర్ పేరు! మరి డాక్టర్లు ఏం చెబుతున్నారో తెలుసా?



ప్రముఖ డ్యాన్స్ రియాలిటీ షో 'ఢీ' తో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు పండు మాస్టర్. తన సూపర్బ్ డ్యాన్స్ మూమెంట్స్ తో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నాడు. ముఖ్యంగా ఓ టీవీ షోలో 'నాది నక్కిలీసు గొలుసు' అనే పాటకు లేడీ గెటప్ లో పండు మాస్టర్ వేసిన స్టెప్పులు సోషల్ మీడియాను షేక్ చేశాయి. పండు మాస్టర్ పెర్ఫామెన్స్ కారణంగానే 'నాది నక్కిలీసు గొలుసు' అనే పాట కూడా బాగా ఫేమస్ అయ్యింది. అన్నట్లు పండు మాస్టర్ లో కేవలం డ్యాన్సింగ్ ట్యాలెంటే కాదు.. అతని కామెడీ టైమింగ్ కూడా అద్భుతంగా ఉంటుంది. ఢీ షోతో పాటు ఇతర టీవీ షోల్లో తన కామెడీతో ఆడియెన్స్ ను కడుపుబ్బా నవ్వించాడు పండు మాస్టర్. ప్రస్తుతం 'ఢీ 20' డ్యాన్స్ రియాలిటీ షోలోనూ ఒక కంటెస్టెంట్ గా వ్యవహరిస్తున్నాడీ కొరియో గ్రాఫర్. మొన్నటివరకు 'ఈ సాలా కప్ నామ్ దే' అంటూ సందడి చేసిన పండు మాస్టర్ ఉన్నట్లుండి రోడ్డు ప్రమాదం బారిన పడ్డాడు. కెరీర్ పీక్ స్టేజ్ లో ఉన్నప్పుడు అందులోనూ సరిగ్గా కాళ్లకు తీవ్రమైన గాయాలు కావడం పండు మాస్టర్ అభిమానులను తీవ్ర ఆవేదనకు గురి చేస్తోంది.
ఇదిలా ఉంటే పండు మాస్టర్‌కు మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న బిగ్ బాస్ 10 రియాలిటీ షోలోనూ కంటెస్టెంట్ గా పాల్గొనే ఛాన్స్ కూడా వచ్చిందట. పండు మాస్టర్ కూడా ఈ షోకు వెళ్లాలనే యోచనలో ఉన్నాడట.

PUBLISHED AND OWNED BY **DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS** 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJ-GIRI, TELANGANA - 500083.,**EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132**, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com